జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

కృష్ణ | గురువారం 21 మే 2026 | సంపుటి : 01 | సంచిక :296 | పేజీలు : 12 | వెల : 4/- | PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## పేదలకు ఉచిత వైద్యం తప్పనిసరి..

- ప్రైవేట్ ఆసుపత్రులకు సుప్రీంకోర్టు గట్టి హెచ్చరిక!
- సామాన్యులకు వైద్యం అందని ద్రాక్ష కావొద్దని గట్టిగా చెప్పిన న్యాయస్థానం..
- ప్రభుత్వ రాయితీలు, తక్కువ ధరల భూములపై నిర్మించిన ప్రైవేట్ ఆసుపత్రులు పేద రోగులకు ఉచిత సేవలు అందించాల్సిందేనని స్పష్టం
- గతంలో ఇచ్చిన తీర్పులను బేఖాతరు చేస్తున్న యాజమాన్యాలపై కోర్టు తీవ్ర అసహనం
- నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు



## నకిలీ సోషల్ మీడియా అకౌంట్స్‌పై ఉక్కుపాదం

- నీట్ పరీక్షకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు
- కేంద్ర భద్రతా, నిఘా సంస్థలతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం
- పరీక్షను సురక్షితంగా, పటిష్టంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అప్రమత్తతను పెంచాలి
- పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలి



## హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్ ప్రారంభం

ఏపీలో టూరిజంకు ఉజ్వల భవిష్యత్

టెంపుల్ టూరిజమ్, డెస్టినేషన్ వెడ్డింగ్ లకు ప్రాధాన్యత



**అమరావతి**

రాష్ట్రంలో టూరిజం అభివృద్ధికి స్టేక్ హోల్డర్స్ అందరూ సహకరించాలని పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫి శాఖామాత్యులు కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. ఏపీ సచివాలయంలోని రెండవ బ్లాక్ లోని సమావేశమందిరంలో టూరిజం అభివద్ధిపై మంత్రి కందుల దుర్గేష్ వర్చువల్ సమావేశంను బుధవారం నిర్వహించారు. ముందుగా హాలిడే ఇన్ ఆంధ్రప్రదేశ్ పోస్టర్ ను మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖాధికారులు లాంచనంగా ప్రారంభించారు. ఈ సంరద్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ యుద్ధ వాతావరణ నేపథ్యంలో ప్రధానమంత్రి మోదీ పిలుపులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశా నిర్దేశంలో రాష్ట్రంలో పర్యాటక రంగాన్ని పరుగులు - మిగతా3లో



## ఆర్థిక తుపాను రాబోతుంది

- మహనీయుల విగ్రహాల ముందు తలలు వంచడం పెద్ద ఫ్యాషన్‌గా మారింది
- మహనీయులను స్మరించుకుంటున్నామే తప్ప, వారు నమ్మిన సిద్ధాంతాలను సరిగ్గా కాపాడుకోలేకపోతున్నామని రాహుల్ వ్యాఖ్య
- రాబోయే రోజుల్లో రైతులకు ఎరువులు కూడా దొరకని పరిస్థితి రానుంది
- రానున్న కొద్ది నెలల్లో ద్రవ్యోల్బణం ఎక్కడికి చేరుతుందో. పెట్రోల్, డీజిల్, గ్యాస్, పప్పుధాన్యాలు, బియ్యం ధరలు ఎక్కడికి చేరుతాయో మీరే చూడండి

## గుర్తుకొస్తున్నాయి.. గుర్తుకొస్తున్నాయి



- చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న సీఎం చంద్రబాబు
- కుప్పంలో గంగమ్మ జాతరకు వెళ్లి వస్తూ తాటి ముంజులు తిన్న సీఎం దంపతులు

**కుప్పం**

కుప్పంలో ప్రసన్న తిరుపతి గంగమ్మ జాతరలో బుధవారం ముఖ్యమంత్రి చంద్రబాబు దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ముఖ్యమంత్రి దంపతులు పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా సీఎం దంపతులకు పూర్ణ కుంభంతో అర్చకులు స్వాగతం పలికారు. సంప్రదాయ పద్ధతుల్లో ప్రసన్న తిరుపతి - మిగతా3లో

## సీఏఏ పరిధిలోకి రాని ప్రతి ఒక్కరూ చొరబాటుదారులే

- వారిని దేశం నుంచి పంపించేస్తాం : బంగాల్ సీఎం
- సరిహద్దు కంచె కోసం దీూఖీకు భూమిని అప్పగించిన బంగాల్ సర్కార్
- గత ప్రభుత్వ ఓటు బ్యాంకు రాజకీయాలు వల్ల భూమి బదిలీ నిలిచిపోయింది
- బంగాల్ రాష్ట్రం బంగ్లాదేశ్‌తో సుమారు 2,200 కిలోమీటర్ల మేర అంతర్జాతీయ సరిహద్దును పంచుకుంటోంది



## హస్త కళారూపాలు.. వినియోగదారుల ఇళ్లకే డోర్ డెలివరీ



### లేపాక్షి షో రూమ్ లకు నూతన హంగులు

### ఏపీహెచ్డీసీ అధికారులతో సమీక్షలో మంత్రి సవిత

**అమరావతి**

లేపాక్షి షో రూమ్ లను అభివద్ధి చేయడంతో పాటు ఈ కామర్స్, సోషల్ మీడియా వేదికగా కళారూపాలను నేరుగా వినియోగదారుల ఇళ్లకే డోర్ డెలివరీ చేయనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత - మిగతా3లో



## ఏఐఏడీఎంకే మద్దతు తీసుకోవద్దు

- అది ప్రజాతీర్పునకు వ్యతిరేకం
- టీవీకేకు సీపీఐ(ఎం) హెచ్చరిక
- తమిళనాట రసవత్తర రాజకీయాలు
- ఏఐఏడీఎంకే మద్దతు తీసుకోవద్దని టీవీకేకు సీపీఐ(ఎం) హెచ్చరిక
- అది ప్రజాతీర్పునకు విరుద్ధమని వ్యాఖ్య

## ఎరువుల అక్రమాలపై ఉక్కుపాదం

- ఎరువులను పక్కదారి పట్టిస్తే డీలర్ల లైసెన్సులు రద్దు
- ప్రత్యేక తనిఖీలు, విజిలెన్స్ నిఘా పెంపుకు ఆదేశాలు
- వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**అమరావతి**

రాష్ట్రంలో రైతులకు అందాల్సిన ఎరువులను అక్రమంగా పక్కదారి పట్టించడం, వ్యవసాయేతర అవసరాలకు వినియోగించడం, బ్లాక్ మార్కెట్, అక్రమ నిల్వలు, ఇతర ప్రాంతాలకు తరలింపు వంటి వ్యవహారాలపై రాష్ట్ర ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది. రైతుల ప్రయోజనాలను దెబ్బతీసే ఎలాంటి చర్యలనైనా ప్రభుత్వం అత్యంత తీవ్రంగా పరిగణిస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. రైతులకు సరైన సమయంలో నాణ్యమైన ఎరువులు అందకుండా కొరత సష్టించే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని మంత్రి ఘాటుగా హెచ్చరించారు. ఎరువులను అక్రమంగా నిల్వ చేయడం, ఇతర రాష్ట్రాలకు - మిగతా3లో

# ఆర్థిక తుపాను రాబోతుంది

దేశ రాజ్యాంగంపై నిరంతరాయంగా దాడులు జరుగుతున్నాయని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. రాజ్యాంగాన్ని బలహీనపరిచే కుట్రలు సాగుతున్నాయని, దీన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. ఉత్తర్‌ప్రదేశ్ రాయ్‌బరేలీలో జరిగిన బహుజన్ స్వాభిమాన్ సభలో రాహుల్ గాంధీ పాల్గొన్నారు. భారత రాజ్యాంగం అనేది కేవలం ఒక సాధారణ పత్రం కాదని, అది డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్, మహాత్మా గాంధీ సిద్ధాంతాలకు సజీవ రూపమని తెలిపారు. మహనీయులను స్మరించుకుంటున్నామే తప్ప, వారు నమ్మిన సిద్ధాంతాలను సరిగ్గా కాపాడుకోలేకపోతున్నామని చెప్పారు. మహనీయుల విగ్రహాల ముందు తలలు వంచడం పెద్ద ఫ్యాషన్‌గా మారిందని, కానీ అదే మహనీయులు రాసిన రాజ్యాంగంపై, వారు నమ్మిన సిద్ధాంతాలపై దాడులు జరుగుతుంటే మాత్రం అందరూ మౌనంగా ఉంటున్నారని మండిపడ్డారు. రాజ్యాంగంపై ప్రధాని మోదీ రోజు దాడి చేస్తూనే ఉన్నారని ఆరోపించారు. ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరచడం, దేశంలో కుల గణన చేపట్టకపోవడం ఇందులో భాగమేనన్నారు. దేశ ప్రయోజనాలను పణంగా పెట్టి అంబానీ, అదానీ వంటి పెద్ద పారిశ్రామికవేత్తల ప్రయోజనాలకే కేంద్ర ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తోందని రాహుల? గాంధీ దుయ్యబట్టారు.

"ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విదేశాలకు వెళ్లొద్దు, బంగారం కొనొద్దు, ఎలక్ట్రిక్ వాహనాలు కొనండి అని చెప్తున్నారు. ఆయనే స్వయంగా వేల కోట్ల రూపాయల విలువైన విమానాల్లో విదేశీ పర్యటనలకు వెళ్తున్నారు. రాబోయే రోజుల్లో రైతులకు ఎరువులు కూడా దొరకని పరిస్థితి రానుంది. ఆర్థిక తుపాను రాబోతుంది. మీరే చూడండి. రానున్న కొద్ది నెలల్లో ద్రవ్యోల్బణం ఎక్కడికి చేరుతుందో. పెట్రోల్, డీజిల్, గ్యాస్, పప్పుధాన్యాలు, బియ్యం ధరలు



ఎక్కడికి చేరుతాయో మీరే చూడండి. ఎన్నికలకు ముందు దేశంలో పెట్రోల్, గ్యాస్ కొరత ఏమీ లేదని ప్రధాని చెప్పారు. పెట్రోల్ ధరలు పెరగవన్నారు. ఈరోజు పెట్రోల్ ధరలు పెరుగుతుంటే అంబానీ మాత్రం భారతదేశం నుంచి విదేశాలకు పెట్రోల్‌ను ఎగుమతి చేస్తున్నారు. అంబానీ రష్యా నుంచి పెట్రోల్‌ను కొనుగోలు చేసి విదేశాల్లో విక్రయిస్తున్నారు. ఆ డబ్బుతోనే ప్రధానికి నిధులు సమకూరుస్తున్నారు."

**'అలా చేయకుండా మెలోనితో కలిసి చాక్లెట్లు తిని వీడియోలు చేశారు'**

మరోవైపు ఇటలీ ప్రధాన మంత్రి జార్జియా మెలోనికి ప్రధాని మోదీ మెలోడి చాక్లెట్లు ఇవ్వడంపైనా రాహుల్? స్పందించారు. ప్రజల రక్షణ కోసం చర్యలు తీసుకోవాల్సిన ఆయన, ఇటలీ ప్రధానితో చాక్లెట్లు తిని వీడియోలు తీశారని ఎద్దేవా చేశారు. అమేఠీలో నిర్వహించిన సభలో మాట్లాడిన ఆయన ఈ మేరకు ప్రధాని మోదీపై విమర్శలు గుప్పించారు. "మనకు చమురు హర్మూజ్ జలసంధి గుండా వస్తుంది కానీ ఇప్పుడు దానిని మూసివేశారు. అయినా, ఇటీవలి అసెంబ్లీ ఎన్నికలకు ముందు చమురు, గ్యాస్, పెట్రోల్ కొరత లేదని, అంతా బాగానే ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. గత రెండు నెలలుగా పార్లమెంటులోనూ, ప్రసంగాల్లోనూ ఒక ఆర్థిక తుఫాను రాబోతోందని నేను నెలల తరబడి చెబుతూనే ఉన్నాను. దీని వల్ల రైతులు, కార్మికులు, యువత, సోదరీమణులు తీవ్రంగా నష్టపోబోతున్నారు. ఇలా చెబితే బీజేపీ నాయకులు నన్ను ఎగతాళి చేస్తున్నారు. ప్రజలను రక్షించడానికి, వారికి ఆర్థిక రక్షణ కవచం కోసం నరేంద్ర మోదీ గత మూడు నెలలుగా చర్యలు తీసుకోవాల్సింది. కానీ ఆయన అలా చేయలేదు. దానికి బదులుగా ఆయన ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనితో కలిసి చాక్లెట్లు తిని వీడియోలు చేశారు." అని రాహుల్ గాంధీ అన్నారు.

"ఇటలీ ప్రధానమంత్రి జార్జియా మెలోనిని కలవడానికి వెళ్లే ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ భారత ప్రజలతో ఒక ఆర్థిక తుఫాను రాబోతోందని చెప్పారు. ప్రజలు పెట్రోల్ తక్కువగా వాడాలని, బంగారం కొనవద్దని, తక్కువ ఖర్చు చేయాలని, విదేశాలకు ప్రయాణించడం మానుకోవాలని అన్నారు. కానీ, కేవలం ఒక్క రోజు తర్వాత మోదీ తన జేబులో చాక్లెట్లు పెట్టుకుని రూ. 3,000-4,000 కోట్ల విలువైన విమానం ఎక్కి ఇటలీకి వెళ్లారు. అక్కడ ప్రధానమంత్రికి మెలోని చాక్లెట్ ఇచ్చారు. ఈ దేశ ప్రజలను ఏ విధంగా అపహాస్యం చేస్తున్నారో ఇప్పుడు చూడండి. పెట్రోల్, గ్యాస్ కొరత ఉంది. వ్యాపారాలు, ఫ్యాక్టరీలు మూతపడుతున్నాయి. ద్రవ్యోల్బణం పెరుగుతోంది, రైతులకు ఎరువులు అందడం లేదు, మొత్తం పారిశ్రామిక వ్యవస్థ కుప్పకూలుతుంది. 'పెద్ద నోట్ల రద్దు తర్వాత నల్లధనాన్ని నిర్మూలించకపోతే నన్ను ఉరితీయండి' అని నరేంద్ర మోదీ అన్నారు. మీకు గుర్తుందా? ఆయన చేతులు జోడించి ఏడుస్తూ ఆ మాట అన్నారు. కొవిడ్ సమయంలో లాక్‌డౌన్ విధించారు, కార్మికులు నష్టపోయారు, రైతులు నాశనమయ్యారు. ఇప్పుడు మరోసారి చేతులు జోడించి ఏడ్చే సమయం వస్తోంది." అని రాహుల్ గాంధీ అన్నారు.

# ఏఐఏడీఎంకే మద్దతు తీసుకోవద్దు

తమిళనాట విజయ్ నేతృత్వంలోని టీవీకే సర్కార్‌కు ఆదిలోనే తీవ్ర అడ్డంకులు ఏర్పడుతున్నాయి. టీవీకే సర్కార్ ఒకవేళ ఏఐఏడీఎంకే మద్దతు స్వీకరించినా లేదా ఆ పార్టీని మంత్రివర్గంలో చేర్చుకున్నా, తాము వెలుపల నుంచి ఇస్తున్న మద్దతును పునఃసమీక్షించుకోవాల్సి ఉంటుందని సీపీఐ(ఎం) తమిళనాడు రాష్ట్ర కార్యదర్శి పి.షణ్ముగం హెచ్చరించారు. మంగళవారం తిరువారూర్ జిల్లా తిరుతురైపూండిలో విలేకరులతో మాట్లాడిన షణ్ముగం, రాష్ట్రంలో రాజకీయ స్థిరత్వాన్ని కాపాడటానికి మాత్రమే విజయ్ సర్కార్?కు మద్దతు ఇచ్చామని తెలిపారు. గవర్నర్ పాలన పేరుతో దొడ్డిదారి గుండా బీజేపీ అధికారంలోకి రాకుండా నిరోధించడానికే తాము టీవీకేకు అండగా నిలిచామని పేర్కొన్నారు. "108 స్థానాలతో అతిపెద్ద పార్టీగా అవతరించిన టీవీకేకు ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే హక్కు ఉంది. అందుకే బీజేపీ ప్రభుత్వం గవర్నర్ పాలన పేరుతో ఇక్కడ దొడ్డిదారిన పాలన చేయకూడదని మేము భావించాం. తమిళనాట మళ్లీ ఎన్నికలు జరగకూడదనే ఉద్దేశంతోనే మేము విజయ్ సర్కార్?కు మద్దతు ఇచ్చాం" అని అన్నారు.

"తమిళనాడులో ప్రత్యామ్నాయ పరిపాలన అందిస్తామనే వాగ్దానంతో విజయ్ అధికారంలోకి వచ్చారు. కాబట్టి ఆల్ ఇండియా అన్నా ద్రవిడ మున్నేట్ర కజగం (ఏఐఏడీఎంకే)ను ప్రభుత్వంలో భాగం చేయడం సరికాదు. ప్రజలు ఏఐఏడీఎంకే, డీఎంకే పార్టీలకు ప్రత్యామ్నాయంగా టీవీకేకు ఓటు వేశారు. అలాంటి పార్టీల మద్దతును ఇప్పుడు టీవీకే స్వీకరించడం లేదా వారిని మంత్రివర్గంలో చేర్చుకోవడం అనేది ప్రజా తీర్పునకు, వారి ఆశయానికి పూర్తిగా వ్యతిరేకం." అయితే అధికార పార్టీ ఆ దిశగా అడుగులు వేయదని తాము ఆశిస్తున్నట్లు పి.షణ్ముగం పేర్కొన్నారు. కానీ ఒక వేళ ఏఐఏడీఎంకే మద్దతు తీసుకోవాలనే నిర్ణయమే తీసుకుంటే, తాము ఇస్తున్న మద్దతును సమీక్షించుకోవడానికి వామపక్ష పార్టీలు సిద్ధంగా ఉంటాయని ఆయన



హెచ్చరించారు. ఇక ఏఐఏడీఎంకే అంతర్గత పరిణామాలపై స్పందిస్తూ, ఆ పార్టీలో వర్గ పోరాటాలు కొత్తేమీ కాదని అన్నారు. వాటిని ప్రజల సంక్షేమంతో సంబంధం లేని అంతర్గత విషయాలుగా షణ్ముగం అభివర్ణించారు.

ఇటీవల జరిగిన తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే నేతృత్వంలోని కూటమిలో భాగంగా సీపీఐ(ఎం), సీపీఎంలు పోటీ చేసి, చెరో రెండేసి స్థానాలను గెలుచుకున్నాయి. మరోవైపు విజయ్ టీవీకే పార్టీ 108 స్థానాల్లో జయకేతనం ఎగురవేసి, అతిపెద్ద పార్టీగా నిలిచింది. అయితే మ్యాజిక్ ఫిగర్?కు 10 స్థానాల దూరంలో నిలిచిపోయారు. దీనితో అక్కడ గవర్నర్ పాలన గానీ, మళ్లీ ఎన్నికలు జరిగే అవకాశాలు గానీ ఉన్నాయనే వార్తలు వచ్చాయి. మరోవైపు డీఎంకే, ఏఐఏడీఎంకేలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాయనే రూమర్స్ కూడా వచ్చాయి. అయితే డీఎంకే కూటమి నుంచి అనూహ్యంగా కాంగ్రెస్ బయటకు వచ్చి విజయ్?కు మద్దతు ఇచ్చింది. తర్వాత సీపీఐ(ఎం), వీకేసీ, ఐయూఎంఎల్ తదితర పార్టీలు ఆయను మద్దతు ప్రకటించాయి. దీనితో విజయ్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. ఇక ఫ్లోర్ టెస్ట్ సమయానికి ఏఐఏడీఎంకే నుంచి గెలిచిన కొందరు ఎమ్మెల్యేలు కూడా విజయ్?కు సపోర్ట్ చేయడం గమనార్హం.

**వీసీకే, ఐయూఎంఎల్‌కు ఆహ్వానం**

మరోవైపు రాష్ట్రమంత్రివర్గంలో చేరాలని తమిళనాడు ప్రజా పనులు, క్రీడాభివృద్ధి శాఖ మంత్రి అధవ్? అర్జున బుధవారం వీసీకే, ఐయూఎంఎల్? పార్టీలకు ఆహ్వానం పలికారు. ఎలాగైనా అధికారంలోకి రావాలనే లక్ష్యంతో డీఎంకే, ఏఐఏడీఎంకే పార్టీలు పరస్పరం చేతులు కలిపి, టీవీకీ సర్కార్ ఏర్పడకుండా అడ్డుకోవడానికి ప్రయత్నించాయని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి విజయ్? తన మంత్రివర్గం ఒకే కుటుంబంలా పనిచేయాలని ఆశిస్తున్నారని, వామపక్ష పార్టీలను కూడా తన మంత్రివర్గంలో చేర్చుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారని అధవ్ అర్జున పరోక్షంగా సూచించారు.

**మంత్రివర్గంలో చేరికపై ఆలోచిస్తాం!**

మరోవైపు రాష్ట్ర మంత్రి వర్గంలో చేరాలంటూ టీవీకే నేత అధవ్? అర్జున ఇచ్చిన ఆహ్వానంపై, వీసీకే అధ్యక్షుడు థోల్? తిరుమావలవన్ తనదైన రీతిలో? స్పందించారు. "మేము టీవీకే ఆహ్వానాన్ని గౌరవిస్తున్నాం. మేము ప్రస్తుతం డీఎంకే కూటమిలోనే ఉన్నాం. అయితే మా పార్టీ ఉన్నత స్థాయి కమిటీ సమావేశం జరిగినప్పుడు, చాలా మంది మంత్రివర్గంలో భాగం కావాలనే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మేము పార్టీ కార్యకర్తలతో కూడా చర్చించి, మా నిర్ణయాన్ని ప్రకటిస్తాం" అని అన్నారు.

# నకిలీ సోషల్ మీడియా అకౌంట్స్‌పై ఉక్కుపాదం

రాబోయే నీట్ పునఃపరీక్షను అత్యంత పారదర్శకంగా, సురక్షితంగా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం ముమ్మర చర్యలు చేపట్టింది.. దీనిలో భాగంగా మంగళవారం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్.. కేంద్ర భద్రతా, నిఘా (ఇంటెలిజెన్స్) ఏజెన్సీల ఉన్నత అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అత్యున్నత స్థాయి నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. పరీక్షను సురక్షితంగా, పటిష్టంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అప్రమత్తతను పెంచాలని, పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ధర్మంద్ర ప్రధాన్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో విద్యా మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు, జాతీయ పరీక్షల ఏజెన్సీ (ఎన్‌టీఏ) డైరెక్టర్ జనరల్ కూడా పాల్గొన్నారు. ముందుగానే లోపాలను గుర్తించి, సకాలంలో నివారణ, సవరణ చర్యలు తీసుకునేందుకు జరుగుతున్న సన్నాహాలను ఈ సమావేశంలో వివరంగా సమీక్షించారు.

నకిలీ సోషల్ మీడియా నెట్‌వర్క్‌లపై నిఘా

ఈ సమావేశంలో భాగంగా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రముఖ సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లైన మెటా (వీమ్ము), గూగుల్ (+శీశీస్త్రశ్రీవ), టెలిగ్రామ్ ప్రతినిధులతో కూడా ప్రత్యేకంగా భేటీ అయ్యారు. పోటీ పరీక్షల సమయంలో టెలిగ్రామ్ ఛానళు ,, అనామక ఆన్‌లైన్ గ్రూపుల ద్వారా వ్యాపిస్తున్న తప్పుడు సమాచారంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాన పరీక్షలకు ముందు ఇలాంటి అనేక ఛానెళ్లు అత్యంత



చురుకుగా మారి, నకిలీ ప్రశ్నపత్రాల లీకేజీ ఆరోపణలు, క్లిక్‌బైట్ కంటెంట్, ధృవీకరించని సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులలో భయాందోళనలు, ఆందోళన, గందరగోళాన్ని రేకెత్తిస్తాయని అధికారులు గుర్తించారని తెలిపారు. ఇలాంటి అనేక లింకులు, తప్పుడు సమాచారాన్ని విస్తరింపజేయడానికి రూపొందించిన ఆటోమేటెడ్ బాట్‌లు, నకిలీ గ్రూపులకు వినియోగదారులను మళ్లిస్తున్నాయని వారు స్పష్టం చేశారు.

ఇంటెలిజెన్స్ ఏజెన్సీలు అందించిన సమాచారం ప్రకారం, పరిమిత సంఖ్యలో ఫోన్ నంబర్ల ద్వారా అనేక అనుమానాస్పద ఛానెళ్లు పనిచేస్తున్నాయి. ఇది సమన్వయంతో, వ్యవస్థీకృతంగా జరుగుతున్న కార్యకలాపాలను సూచిస్తోంది.

ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణిస్తూ, శ్రీ ధర్మేంద్ర ప్రధాన్ ఇలాంటి నెట్‌వర్క్‌లపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షలకు ముందు తప్పుడు సమాచారం, ప్రచారం, భయాందోళనలను వ్యాప్తి చేసే ఛానెళ్లను ముందుగానే గుర్తించి, బ్లాక్ చేసి, తొలగించాలని ఆయన సూచించారు.

తప్పుడు సమాచారాన్ని వేగంగా అరికట్టడానికి, పరీక్షా వ్యవస్థ సమగ్రతను కాపాడటానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు విద్యా మంత్రిత్వ శాఖ, ఎన్‌టిఎ, చట్ట అమలు సంస్థలతో సమన్వయంతో పనిచేయాలని మంత్రి నొక్కి చెప్పారు.

తప్పుడు కథనాల నుండి విద్యార్థులను కాపాడటం, పరీక్షా ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత గల అంశమని ధర్మేంద్ర ప్రధాన్ పునరుద్ఘాటించారు.

## సీఏఏ జూబా పరిధిలోకి రాని ప్రతి ఒక్కరూ చొరబాటుదారులే

భారత్-బంగ్లాదేశ్ సరిహద్దు వెంబడి కంచె నిర్మాణం కోసం బీఎస్‌ఎఫ్‌కు తొలి విడతగా 27 కిలోమీటర్ల భూమిని బదిలీ చేస్తున్నట్లు బంగాల్ సీఎం సువేందు అధికారి తెలిపారు. సరిహద్దు నిర్వహణను బలోపేతం చేసేందుకు బీఎస్‌ఎఫ్‌నకు ఎక్కడ భూమి అవసరమవుతుందో వాటిని అప్పగించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. బీఎస్‌ఎఫ్ ల్యాండ్ ట్రాన్స్‌ఫర్ మీటింగ్‌లో మాట్లాడిన సువేందు అధికారి గత ప్రభుత్వ ఓటు బ్యాంకు రాజకీయాలు వల్ల భూమి బదిలీ నిలిచిపోయిందని ఆరోపించారు. బంగాల్ రాష్ట్రం బంగ్లాదేశ్‌తో సుమారు 2,200 కిలోమీటర్ల మేర అంతర్జాతీయ సరిహద్దును పంచుకుంటోందని, అందులో 1,600 కిలోమీటర్ల మేర మాత్రమే కంచె నిర్మాణం పూర్తయిందని చెప్పారు. మిగిలిన 600 కిలోమీటర్ల సరిహద్దు ప్రాంతం ఇప్పటికీ ఎలాంటి కంచె లేకుండా అలాగే ఉండిపోయిందన్నారు. జాతీయ భద్రతతో ముడిపడి ఉన్న సరిహద్దు మౌలిక సదుపాయాల కల్పనలో కేంద్రానికి మమతా ప్రభుత్వం సహకారం అందించలేదని మండిపడ్డారు. రాష్ట్రంలోకి అక్రమ వలసలు, చొరబాట్లను నిరోధించేందుకు తమ ప్రభుత్వం సరికొత్త, అత్యంత కఠినమైన విధానాన్ని అమలులోకి తెచ్చిందని ముఖ్యమంత్రి ప్రకటించారు. రాష్ట్ర పోలీసులు పట్టుకునే చొరబాటుదారులను నేరుగా బీఎస్‌ఎఫ్‌కు అప్పగించే నిబంధనను ఇప్పుడు కచ్చితంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఈ విషయమై గత ఏడాదే కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి లేఖ రాసినప్పటికీ, గత టీఎంసీ ప్రభుత్వం ఈ ముఖ్యమైన నిబంధనను తొక్కేసిందని దుయ్యబట్టారు. పౌరసత్వ సవరణ చట్టం పరిధిలోకి రాని ప్రతి ఒక్కరినీ చొరబాటుదారులుగానే పరిగణిస్తామని, వారిని తిరిగి సొంత దేశాలకు పంపిస్తామని సీఎం సువేందు అధికారి ప్రకటించారు.

## పేదలకు ఉచిత వైద్యం తప్పనిసరి..



ఢిల్లీలో పేదల ఆరోగ్య హక్కును కాపాడటంలో సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీచేసింది..ప్రభుత్వ రాయితీలు, అనుకూల భూములపై నిర్మించిన ప్రైవేట్ ఆసుపత్రులు పేదలకు ఉచిత వైద్య సేవలు అందించాలని సుప్రీం కోర్టు మరోసారి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. 2018లో ఇచ్చిన తీర్పును అమలు చేయడంలో విఫలమవుతున్న ఆసుపత్రులపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది..నిబంధనలు పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించింది.ప్రభుత్వం నుంచి తక్కువ ధరకు భూములు పొందిన ఆసుపత్రులు పేద రోగులకు 10% ఇన్‌పేషెంట్ బెడ్స్ , 25% అవుట్‌పేషెంట్ సేవలు పూర్తిగా ఉచితంగా అందించాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. ఇందులో మందులు, పరీక్షలు, శస్త్రచికిత్సలు, హాస్పిటల్ ఛార్జీలు అన్నీ ఉచితంగా ఉండాలని పేర్కొంది.. మురికివాడల సమీపంలో ఆసుపత్రులు నిర్మించుకుని, పేదలకు వైద్యం అందించడంలో వెనకడుగు వేయడం సరికాదని సుప్రీంకోర్టు పేర్కొంది. సామాన్యులకు వైద్యం అందని ద్రాక్ష కావొద్దు అని కోర్టు గట్టిగా చెప్పింది.నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సుప్రీం కోర్టు హెచ్చరిక జారీ చేసింది. ఈ తీర్పు దేశవ్యాప్తంగా ఉన్న వందలాది ప్రైవేట్ ఆసుపత్రులపై తీవ్ర ప్రభావం చూపనుంది.

**ఢిల్లీ ఆసుపత్రుల్లో ఏం జరిగిందంటే ?:**

ఢిల్లీలోని ప్రైవేట్ ఆసుపత్రులలో ఆర్థికంగా బలహీన వర్గాల వారికి ఉచిత చికిత్సను అమలు చేయడానికి ప్రామాణిక కార్యాచరణ విధానం రూపొందించాలని ఢిల్లీ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు ఆదేశించింది..గతంలో ధిక్కార నోటీసులు జారీ చేసిన 51 ఆసుపత్రులలో కేవలం 4 మాత్రమే నిబంధనలను పాటిస్తున్నాయని కోర్టు పేర్కొంది.రాయితీతో ప్రభుత్వ భూములపై నిర్మించిన ఢిల్లీలోని ప్రైవేట్ ఆసుపత్రులలో ఆర్థికంగా బలహీన వర్గాల (జుబొ) రోగులకు ఉచిత చికిత్సను అందించాలని ఆదేశించిన తన 2018 తీర్పును సమర్థవంతంగా అమలు చేయడానికి, ఒక ప్రామాణిక కార్యాచరణ విధానం (ూశూ) రూపొందించడం కోసం ప్రభుత్వ అధికారులు, భూ యాజమాన్య సంస్థలు ప్రైవేట్ ఆసుపత్రులతో కూడిన ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది.గతంలో ఆదేశాలు జారీ చేసినప్పటికీ, అనేక ఆసుపత్రులు నిబంధనల పాటింపు అఫిడవిట్లను దాఖలు చేయడంలో విఫలమయ్యాయని, బలహీన వర్గాల రోగులకు 10% ఝూణ (ఇన్‌పేషెంట్ డిపార్ట్‌మెంట్ -- ఇక్కడ రోగిని 24 గంటలు లేదా అంతకంటే ఎక్కువ ఆసుపత్రిలో చేర్చుతారు), 25% ూూణ చికిత్సను ఉచితంగా అందించాలనే నిబంధనను ఉల్లంఘించినట్లు జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా జస్టిస్ ఎన్.వి. అంజరియాలతో కూడిన ధర్మాసనం పేర్కొంది.ప్రైవేట్ ఆసుపత్రులు నిబంధనల పాటించడం పై ఒక నివేదికను సిద్ధం చేయడానికి న్యాయస్థానం గతంలో సీనియర్ న్యాయవాది సంజయ్ జైన్ న్యాయవాది నినాద్ లాడ్‌లను అమీసీ క్యూరీలుగా నియమించింది. బలహీన వర్గాల ప్రజలకు (జుబొ) ఉచిత చికిత్స అందించాలన్న న్యాయస్థానం యొక్క 2018 తీర్పును ఉల్లంఘించినందుకు ధిక్కార నోటీసులు జారీ చేయబడిన 51 ఆసుపత్రులతో పాటు, అమికస్ క్యూరీ మే 10, 2026న సుప్రీంకోర్టు కు ఒక నివేదికను సమర్పించారు. ఢిల్లీ అర్బన్ షెల్టర్ ఇంప్రూవ్‌మెంట్ బోర్డ్ , ణణూ అధీకృత కాలనీల వద్ద మురికివాడలు, బస్తీల వద్ద ఆసుపత్రులలో చికిత్స పొందడానికి వెళ్ళే వారి డేటా ఆధారంగా నివేదిక రూపొందించారు.

**సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించిన ఆసుపత్రులు:**

సుప్రీంకోర్టు తీర్పును ఉల్లంఘించినట్లు తేలిన 51 ఆసుపత్రులలో, మాక్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ప్రైమస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, వెంకటేశ్వర్ హాస్పిటల్, విమ్హాన్స్ హాస్పిటల్ మూల్‌చంద్ హాస్పిటల్ అనే ఆరు ఆసుపత్రులు మినహా, మిగిలినవన్నీ నిబంధనల పాటింపు అఫిడవిట్‌ను దాఖలు చేశాయి. 51 ఆసుపత్రులలో, అమర్ జ్యోతి ఆసుపత్రి, భగవతి ఆసుపత్రి, వేణు ఐ ఇన్‌స్టిట్యూట్, జివోదయ ఆసుపత్రి అనే నాలుగు ఆసుపత్రులు మాత్రమే కోర్టు తీర్పును పాటించినట్లు తేలింది. అమికస్ క్యూరీ నివేదికను పరిగణనలోకి తీసుకున్న కోర్టు, ఉచిత చికిత్స ఆదేశాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి సమన్వయంతో కూడిన సంస్థాగత చర్య అవసరమని పేర్కొంది..దీనికోసం పలు అధికార వర్గాలు, భాగస్వాములతో ఒక సంయుక్త సమావేశం నిర్వహించాలని ఆదేశించింది.

## అది అసాంఘిక శక్తుల పనే కుట్రపూరితంగానే రైళ్లలో అగ్నిప్రమాదాలు

ఇటీవలి రైళ్లలో జరిగిన అగ్నిప్రమాద ఘటనలపై రైల్వే శాఖ బుధవారం కీలక ప్రకటన విడుదల చేసింది. కుట్రపూరిత విద్రోహ చర్యల కారణంగానే ఆ ప్రమాదాలు జరిగాయని తెలిపింది. పలు ఘటనల్లో అసాంఘిక శక్తుల ప్రమేయం ఉందని దర్యాప్తులో తేలిందని వెల్లడించింది. మే 19న (మంగళవారం) మధ్యాహ్నం దాదాపు 3.45 గంటలకు బంగాల్‌లోని హౌరా స్టేషన్‌లో ఆగి ఉన్న మిథిలా ఎక్స్‌ప్రెస్‌లోని ఒక బోగీలో మంటలు చెలరేగిన విషయాన్ని రైల్వేశాఖ గుర్తుచేసింది. వెంటనే రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్‌పీఎఫ్), ఫోరెన్సిక్ టీమ్స్ తనిఖీలు చేపట్టగా, ఆ బోగీలోని టాయిలెట్‌లో పెట్రోలుతో తడిపిన సగం కాలిన గుడ్డ ముక్క లభించిందని తెలిపింది. మొత్తం రైల్వే సిబ్బంది చురుగ్గా స్పందించి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చి పెద్ద ప్రమాదాన్ని నివారించారని రైల్వేశాఖ పేర్కొంది. కొంతమంది అసాంఘిక శక్తులు ప్రయాణికుల భద్రతకు ముప్పు కలిగించడానికి, రైల్వే వ్యవస్థలో భయాందోళనలు, గందరగోళాన్ని సృష్టించడానికి ప్రయత్నిస్తున్నట్లు ప్రాథమిక పరిస్థితులు సూచిస్తున్నాయని రైల్వేశాఖ వెల్లడించింది. ఆర్‌పీఎఫ్, సంబంధిత దర్యాప్తు సంస్థలు ఈ విషయాలన్నింటిపై లోతైన దర్యాప్తు చేస్తున్నాయని చెప్పింది. గత వారం రోజుల వ్యవధిలో రాజస్థాన్‌లోని అమరపుర స్టేషన్ సమీపంలో, మధ్యప్రదేశ్ పరిధిలోని కోట రైల్వే డివిజన్‌లో, బిహార్‌లోని ససారం రైల్వే స్టేషన్‌లో, బంగాల్‌లోని హౌరా స్టేషన్‌లో రైళ్లలో జరిగిన నాలుగు అగ్నిప్రమాద ఘటనలను తాజా ప్రకటనలో రైల్వేశాఖ ప్రస్తావించింది. ఈ సంఘటనలను తాము చాలా తీవ్రంగా పరిగణిస్తున్నామని, ప్రతి ఘటనలోనూ ఆర్‌పీఎఫ్ లోతైన దర్యాప్తును నిర్వహిస్తోందని తెలిపింది. రాజస్థాన్‌లోని అమరపుర స్టేషన్ సమీపంలో రైలుబోగీలోని పరుపు, సామగ్రికి నిప్పు పెట్టినట్లు ఆరోపణలు వచ్చాయని పేర్కొంది. బంగాల్‌లోని హౌరా స్టేషనులో అగ్నిప్రమాదానికి గురైన రైలు బోగీలోని టాయిలెట్ నుంచి పెట్రోలులో తడిపిన వస్త్రాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారని చెప్పింది.

# గ్రామ ప్రజల ఆరోగ్యమే ప్రాధాన్యం





పంచాయతీ సెక్రటరీ రామాంజనేయులు

సులువాయి గ్రామంలో వాటర్ ట్యాంక్ శుద్ధీకరణ

పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్తులు సహకరించాలని విజ్ఞప్తి

**హోళగుంద, మే 20, ప్రజా జ్యోతి న్యూస్: –** మండల పరిధిలోని సులువాయి గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా, ప్రజలకు స్వచ్ఛమైన మరియు సురక్షితమైన తాగునీటిని అందించేందుకు పంచాయతీ యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా బుధవారం సులువాయి గ్రామంలోని ప్రధాన తాగునీటి వాటర్ ట్యాంక్‌ను పంచాయతీ సెక్రటరీ రామాంజనేయులు ఆధ్వర్యంలో ప్రత్యేకంగా శుభ్రపరిచే కార్యక్రమాన్ని నిర్వహించారు.గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ట్యాంక్‌లో పేరుకుపోయిన మలినాలను, చెత్తను సిబ్బంది పూర్తిగా తొలగించారు. అనంతరం బ్లీచింగ్, ఇతర రసాయనాలతో ట్యాంకును పూర్తిగా శానిటైజేషన్ (క్రిమిసంహారక ప్రక్రియ) చేసి, నీటి నాణ్యత మెరుగయ్యేలా పకడ్బందీ చర్యలు తీసుకున్నారు.ఈ సందర్భంగా పంచాయతీ సెక్రెటరీ రామాంజనేయులు గారు మాట్లాడుతూ:గ్రామంలో ఎలాంటి తాగునీటి సమస్యలు తలెత్తకుండా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ పరిశుభ్రత కార్యక్రమాన్ని చేపట్టామని,భవిష్యత్తులో కూడా ఇలాంటి శుద్ధీకరణ పనులను నిరంతరం తరచూ నిర్వహిస్తామన్నారు. గ్రామ ప్రజలు కూడా తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ, పంచాయతీ అభివృద్ధికి, ఆరోగ్య రక్షణకు పూర్తిగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యాలయ సిబ్బంది, వాటర్ సప్లై సిబ్బంది మరియు కార్మికులు పాల్గొన్నారు. పంచాయతీ అధికారులు తీసుకున్న ఈ ముందస్తు చర్య పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# ఉచిత, నిర్బంధ విద్య ప్రతి బిడ్డ హక్కు

## ఎం వి ఫౌండేషన్ గ్రామసభలో ప్రజల తీర్మానం

## సులువాయిలో బాలకార్మిక, బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన సదస్సు





**హోళగుంద, మే 20, ప్రజా జ్యోతి న్యూస్ –** స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన, బాల్య వివాహాల నివారణ మరియు విద్యా హక్కు చట్టంపై ఎం.వి. ఫౌండేషన్ . ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు విస్తృత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ గ్రామసభకు గ్రామ మాజీ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, మరియు ఎం.వి. ఫౌండేషన్ మండల కో–ఆర్డినేటర్ సేవా నాయక్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి బాలుడు, బాలిక తప్పనిసరిగా పాఠశాలకు వెళ్లాలని, బాల కార్మిక వ్యవస్థకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.

**హాజరు శాతం ఉంటేనే ప్రభుత్వ పథకాలు: పంచాయతీ కార్యదర్శి**

సదస్సులో పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాలకు క్రమం తప్పకుండా హాజరవుతూ, కనీసం 75 శాతం హాజరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఆయా నిబంధనల ప్రకారం హాజరు ఉన్న విద్యార్థుల తల్లిదండ్రులకు మాత్రమే ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందుతాయని స్పష్టం చేశారు. పిల్లలను పనులకు పంపి వారి భవిష్యత్తును పాడుచేయకుండా, చదువుపైనే పూర్తి దృష్టి పెట్టేలా చూడాలని కోరారు.

**ఆడపిల్లల భవిష్యత్తును చిదిమేసే బాల్య వివాహాలు వద్దు: మాజీ సర్పంచ్**

గ్రామ మాజీ సర్పంచ్ మాట్లాడుతూ, బాల్య వివాహాలు ఆడపిల్లల ఆరోగ్యం, వారి ఉజ్వల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. సులువాయి గ్రామాన్ని బాల కార్మిక రహిత, బాల్య వివాహ రహిత ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు గ్రామస్తులందరూ నడుం బిగించాలని, పంచాయతీకి పూర్తి స్థాయిలో సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

**చదువు ప్రతి బిడ్డ ప్రాథమిక హక్కు: ఎం.వి. ఫౌండేషన్ మండల కో–ఆర్డినేటర్ సేవా నాయక్**

ఈ సందర్భంగా ఎం.వి. ఫౌండేషన్ మండల కో–ఆర్డినేటర్ సేవా నాయక్ మాట్లాడుతూ, దేశంలో 6 నుండి 14 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలందరికీ ఉచిత మరియు నిర్బంధ విద్య అనేది ఒక ప్రాథమిక హక్కు అని గుర్తుచేశారు. తల్లిదండ్రులు పాతకాలపు మూఢనమ్మకాలను, వివక్షను పక్కనపెట్టి, ముఖ్యంగా ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలని పిలుపునిచ్చారు.

**కలిసికట్టుగా పనిచేస్తామని గ్రామస్తుల తీర్మానం**

ఈ అవగాహన సదస్సులో గ్రామ ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, సచివాలయ సిబ్బంది, ఎం.వి. ఫౌండేషన్ కోఆర్డినేటర్లు, విలేజ్ ఆర్గనైజర్స్, సులువాయి గ్రామ యువత, పెద్దలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. గ్రామంలోని పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం, చట్ట వ్యతిరేక శక్తుల నిర్మూలన కోసం అందరం కలిసికట్టుగా పనిచేస్తామని గ్రామ ప్రజలంతా ఏకగ్రీవంగా తీర్మానించారు.

# మెలియాపుట్టి మండల కేంద్రంలో గొట్టిపల్లిలో విష జ్వరాల కలకలం





– మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి పర్యటన

**మెలియాపుట్టి (ప్రతినిది ) ప్రజా జ్యోతి మే 20**మెలియాపుట్టి మండలం గొట్టిపల్లి గిరిజన గ్రామం ప్రస్తుతం విష జ్వరాలతో వణికిపోతోంది. గ్రామంలో పెద్ద సంఖ్యలో ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారనే విషయం తెలుసుకున్న వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి గారు పార్టీ నాయకులతో కలిసి గ్రామాన్ని సందర్శించారు. అనారోగ్యంతో బాధపడుతున్న గిరిజనులను స్వయంగా కలిసి, వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారికి ధైర్యం చెప్పారు. గ్రామంలో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉండటాన్ని గమనించిన ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. అక్కడి నుండే ఎంపీడీవో (పీూణూ) కు ఫోన్ చేసి, తక్షణమే గ్రామంలో శానిటేషన్ పనులు చేపట్టాలని, బ్లీచింగ్ చల్లించి పరిసరాలను శుభ్రం చేయాలని ఆదేశించారు. ప్రభుత్వం గిరిజన గ్రామాలపై చూపుతున్న నిర్లక్ష్యం సరికాదు. కూటమి ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధితులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి. పారిశుధ్య పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టి జ్వరాలు అదుపులోకి వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు.

## ఉపాధి కూలికి పాము కాటు




**ప్రజా జ్యోతి, చెన్నూరు, మే 20** చెన్నూరు మండలంలోని రామనపల్లె గ్రామంలో కేసీ కెనాల్ కూడికతీయుట పనులు చేయుచుండగ ఉపాధి హామీ శ్రామికురాలు దస్తగిరిమ్మ పాము కాటు వేయడంతో చెన్నూరు లోని ఆరోగ్య కేంద్రానికి తరలించి చికిత్స చేయించుతున్నట్లు ఉపాధి హామీ ఏపీవో శైలజ తెలిపారు. మెరుగైన వైద్యం కోసం 108 లో కడపలోని రిమ్స్ కు తరలించారు. ప్రాణాప స్థితి లేదని వైద్యులు తెలిపినట్టు ఆమె తెలిపారు.

## నూతన సీఐ వి. కృష్ణను కలిసిన విస్సాపురం మాజీ ఎంపీటీసీ

నిడదవోలు సూర్యనారాయణ చౌదరి



**ఎటపాక, మే 20 (ప్రజాజ్యోతి):** ఎటపాక పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా బాధ్యతలు స్వీకరించిన వి. కృష్ణను బుధవారం విస్సాపురం మాజీ ఎంపీటీసీ, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నిడదవోలు సూర్యనారాయణ చౌదరి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ కృష్ణకు భద్రాచలం సీతారాముల స్వామివారి ప్రసాదం, కళ్యాణ అక్షింతలు అందజేసి పూలగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ పరిధిలోని పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు కరి సత్యనారాయణ, ఆకుల కొండలరావు, ఏసుపాక వెంకట్, కొమరం నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత... మనందరి బాధ్యత

పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్

హోళగుంద గ్రామంలో ముమ్మరంగా 'స్వచ్ఛ పథం' కార్యక్రమం




**హోళగుంద, మే 20, ప్రజా జ్యోతి న్యూస్:–** పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని చాటుతూ, హోళగుంద గ్రామంలో బుధవారం పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్ 'స్వచ్ఛ పథం' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా గ్రామం లోని పలు ప్రధాన రహదా రులు, వీధుల్లో పేరుకు పోయిన చెత్తాచె దారాన్ని తొలగించి గ్రామాన్ని సుంద రంగా తీర్చిదిద్దేం దుకు ఈ ప్రత్యేక డ్రైవ్‌ను చేప ట్టారు.ఈ కార్య క్రమంలో భాగం గా పారిశుధ్య కార్మి కులు రోడ్ల పక్కన పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలు, ఇతర చెత్తను ఊడ్చి ట్రాక్టర్ల ద్వారా చెత్త నుండి సంపద కేంద్రాలకు తరలించారు.చెత్తను పూర్తిగా తొలగించిన అనంతరం, దోమలు, ఈగలు వ్యాపించకుండా మరియు అంటువ్యాధులు ప్రబలకుండా ఉండేందుకు బ్లీచింగ్ పౌడర్ చల్లారు. కార్యక్రమానికి ముందు రోడ్లన్నీ చెత్తతో నిండి అసహ్యంగా కనిపించగా, ఈ స్వచ్ఛత డ్రైవ్ ముగిసిన తర్వాత ఎంతో శుభ్రంగా, ఆహ్లాదకరంగా మారాయి. ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ... గ్రామాన్ని నిరంతరం పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రజలంతా సహకరించాలని, ఎక్కడికక్కడ చెత్త వేయకుండా డస్ట్‌బిన్‌లను ఉపయోగించాలని కోరారు. అదేవిధంగా చెత్తను పంచాయతీ చెత్త బండి లోనే వేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శులతో పలు అంశాల పై డి డి ఓ విజయభాస్కర్ సమీక్ష



**కాట్రేనికోన,ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియో జకవర్గం కాట్రేనికోన మం డలం కాట్రేనికోన లో డి డి ఓ విజయభాస్కర్ బుధ వారం కాట్రేనికోన మండ లంలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. కాట్రేనికోన గ్రామ పంచాయతీ లో "చెత్త నుండి సంపద తయారీ కేంద్రం" పరిశీలించారు. ప్రతీ బుధవారం నిర్వహించే 'స్వచ్ఛ పదం" కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారు. అనంతరం మండల పరిషత్తు కార్యాలయంలో కార్యదర్శులతో సమావేశం అయ్యారు. పంచాయతీ కార్యదర్శులతో పలు అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఎంపీడీఓ బి రాజేశ్వర్ రావు, డిప్యూటీ ఎంపీడీఓలు ఎన్ శంకర నారాయణ, ఎస్ సూర్య నారాయణ రాజు పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించండి





మే 20 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలని కమ్మూరు కూడేరు గ్రామ సచివాలయాలలో కార్యదర్శులకు అర్జీలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణమూర్తి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కార్మికులకు ఉపాధి హామీ కూలీలకు పేదలకు చిన్న స్వర్ణకార రైతులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం ఒక వరం లాగా ఉన్నదని అలాంటి చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహాత్మా గాంధీ పేరు మార్చి విబిజీ గ్రాంజీ పథకం పేరుతో 125 రోజులకు పెంచామని గొప్పలు చెప్పిన ప్రభుత్వం రోజులు పెంచింది కానీ భారీగా నిధులు తగ్గించి గత చట్టంలో ఉన్న గ్యారెంటీని రద్దు చేసింది కేంద్రం ప్రతి ఏడాది 90 శాతం అంటే 9000 కోట్లు రాష్ట్ర ప్రజల ప్రభుత్వం అంటే పదివేల కోట్లు మన రాష్ట్రానికి కేటాయించేది కొత్త చట్టం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం 40% అంటే 4000 కోట్లు కేటాయిస్తే కేంద్రం 6000 కోట్లు కేటాయిస్తామని చెప్పింది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఉపాధి హామీకి ఇవ్వడానికి ?4,000 కోట్లు మా దగ్గర లేవని చెప్పడంతో కేంద్రం కూడా నిధులు ఇవ్వలేదు ఫలితంగా చట్టం చుట్ట బండలయ్యే స్థితి దాపరించింది గతంలో మాన్యువల్ గా మాస్టర్ వేసే స్థానంలో ఫేస్ యాప్ తెచ్చారు దీనివల్ల కొన్నిచోట్ల నెట్టు సౌకర్యం లేక గంటలు తరబడి హాజరు పడక పేదలు పని ప్రదేశాల నుండి ఉసురుమంటూ ఇంటికి తిరిగి వస్తున్నారు తక్షణమే దీని రద్దుచేసి అడిగిన ప్రతి పేదవారికి పని కల్పించాలని కోరుతున్నాం.

డిమాండ్స్.

1. ఉపాధి హామీకి మన రాష్ట్రానికి పదివేల కోట్లు కేంద్రం నిధులు కేటాయించాలి
2. సమ్మర్ అలవెన్స్ కొనసాగించాలి మంచినీళ్లు మజ్జిగ సౌకర్యం కల్పించాలి
3. ఫేస్ యాప్ రద్దు చేయాలి రెండు పూటల పని పద్ధతి రద్దు చేయాలి
4. 30 రోజులు పని చేసిన ప్రతి కుటుంబానికి పనిముట్లు ప్రతి గ్రూప్ కి 102 మెడికల్ కిట్టు ఇవ్వాలి
5. కుటుంబానికి రెండు వందల రోజులు పని రోజుకి 700 రూపాయలు వేతనం ఇవ్వాలి అవినీతిని అరికట్టాలి
6. వారం వారం చేసిన పనులకు వేతనాలు ఇవ్వాలి
7. ఉపాధి వేతనదారులు ప్రమాదంలో మరణిస్తే 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలి
8. ఇప్పటివరకు చేసిన పనులకు పెండింగ్ వేతనాలు ఇప్పించాలి

ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కరీంసాబ్ కార్యదర్శి రాధాకృష్ణ సహాయ కార్యదర్శి మల్లికార్జున మండల నాయకులు లక్ష్మీదేవి ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛపథంలోదూసుకుపోతున్న పాతపట్నం





**పరిశుభ్రతే మా లక్ష్యం ఎంజీ ఆర్ స్ఫూర్తి.**

**ప్రజాజ్యోతిరిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర – స్వచ్ఛ పథంబి కార్యక్రమంలో భాగంగా పాతపట్నం గ్రామ పంచాయతీ పరిధిలో ముమ్మరంగా పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. మన ప్రియతమ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదేశాల మేరకు, ముఖ్యమంత్రి బినారా చంద్రబాబు నాయుడు బి స్ఫూర్తితో పాతపట్నం ప్రధాన రహదారులు, కూడళ్లు, డ్రైనేజీలు, బహిరంగ ప్రదేశాలను పూర్తిస్థాయిలో శుభ్రపరిచారు. గ్రామ పంచాయతీ సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని చెత్త తొలగింపు, బ్లీచింగ్ చల్లడం, ప్లాస్టిక్ నివారణపై అవగాహన కల్పించారు. పరిశుభ్రమైన పాతపట్నమే మన లక్ష్యంబిబిస్వచ్ఛ పథంలో మన అడుగులు – ఎంజీ ఆర్ బాటలో మన ప్రయాణం ఈ కార్యక్రమంలో టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ సైలాడ సతీష్, నీలమణి దుర్గ ఆలయ కమిటీ చైర్మన్ అక్కంధ్ర సన్యాసిరావు ఈ.ఓ రామచంద్ర రావు మరియు పాల్గొన్న ప్రతి ఒక్కరికీ, సహకరించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు.

# వీరన్న బావిలో ముగిసిన పూడికతీత పనులు





**త్వరలో 'ఈరన్న తాత'కు ప్రత్యేక పూజలు**

**హోళగుంద, మే 20, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల పరిధిలోని గజ్జహల్లి గ్రామంలోని ప్రముఖ పురాతన క్షేత్రమైన 'వీరన్న బావి' (ఈరన్న తాత బావి) లో గత 70 రోజులుగా అత్యంత ప్రతిష్టాత్మకంగా సాగుతున్న పూడికతీత పనులు బుధవారంతో విజయవంతంగా ముగిశాయి. ఆధ్యాత్మికతకు, మతసామరస్యానికి ప్రతీకగా నిలిచిన ఈ చారిత్రక బావిని పునరుద్ధరించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ పురాతన బావి కేవలం ఒక నీటి వనరు మాత్రమే కాదు, గ్రామస్థుల అపారమైన ఆధ్యాత్మిక విశ్వాసానికి కేంద్ర బిందువు. ప్రతి ఏడాది శ్రావణ మాసంలో ఇక్కడికి భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. హిందూ, ముస్లింల మతసామరస్యానికి ప్రతీకగా మొహరం పండుగ సమయంలో పీర్లను ఈ బావిలోనే నిమజ్జనం చేయడం ఇక్కడి ప్రత్యేకత. దాదాపు 60 మెట్లతో అద్భుతమైన శైలిలో నిర్మితమైన ఈ బావి సందర్శకులను ఎంతగానో ఆకట్టుకుంటుంది. ప్రస్తుతం భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకుని బావిలో కాంక్రీట్ మెట్ల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ పనులన్నీ పూర్తయిన వెంటనే 'ఈరన్న తాత'కు గ్రామస్తుల ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ప్రత్యేక పూజలు, సాంప్రదాయ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

బావి పునరుద్ధరణ పనులు వేగంగా జరుగుతున్నప్పటికీ, అక్కడికి వెళ్లే దారి సరిగా లేకపోవడం పట్ల భక్తులు, గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా పండుగలు, ఉత్సవాల సమయంలో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. కాబట్టి, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి వీరన్న బావికి శాశ్వత రహదారిని నిర్మించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## కరెంటు అంతరయంతో దోమలతో యుద్ధం



**కాట్రేనికోన,ప్రజాజ్యోతి** డా బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం కాట్రేనికోన మండల కేంద్రమైన కాట్రేని కోనలో గత మూడు రోజులుగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. గంటకు ఒకసారి చొప్పున అంతరాయం ఏర్పడడంతో వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారు. తీవ్రమైన ఎండలు కాయడంతో ప్రజలు ఉక్కపోత తో అల్లాడిపోతున్నారు. ముఖ్యంగా రాత్రిపూట ఈ కోత ఎక్కువగా ఉండడంతో వినియోగదారులు దోమలతో యుద్ధం చేస్తున్నారు. సరఫరా లో అంత రాయం విద్యుత్తు సరఫరా లో అంతరాయం ఏర్పడుతున్న విషయం వాస్తవమేనని, అయితే ఇవిఅధికారిక విద్యుత్ కోతలు కాదని, సిహెచ్ గున్నేపల్లి వద్ద ఇన్సులేటర్ పేలిపోవడం వల్ల అంతరాయం ఏర్పడిందని విద్యుత్ శాఖ సిబ్బంది ఒకరు తెలిపారు. సమస్య పరిష్కారం అయ్యింది అన్నారు. కానీ యధావిధిగా సరఫరా లో అంతరాయం ఏర్పడుతూనే ఉంది. దీనికి సంబంధించి ఆ శాఖ ఉన్నతాధికారులు సమాచారం ఇవ్వడం లేదు.

## విడపనకల్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీలో పలువురికి చోటు

**పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ**

**కృషి చేయాలి:మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి పిలుపు**




**ఉరవకొండ మే 20 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ :-** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉన్నతికి,గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి,నిరంతరం ప్రజల్లో ఉంటూ పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు.విడపనకల్ మండల వైయ స్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన మండల కమి టీలో పలువురు క్రియాశీలక నాయకులకు కీలక పదవులను కేటాయిస్తూ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా నూత నంగా ఎంపికైన కమిటీ వివరాలను వెల్లడిం చారు. నూతన నియామకాల వివరాలు. మండల రైతు సంఘం అధ్యక్షులు:తిమ్మాపురం ధనుంజయ్య రెడ్డి,బీసీ సెల్ మండల అధ్యక్షులు: డోనేకల్ బద్రి,మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు:నాగరాజ్. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి గారు నూతన పదవులు పొందిన నాయకులకు అభినందనలు తెలియజేశారు. పార్టీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆశయాలను,వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అమలు చేసిన ప్రజాసంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆయన ఆకాంక్షించారు. తమపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించినందుకు నూతన పదాధికారులు తిమ్మాపురం ధనుంజయ్య రెడ్డి,డోనేకల్ బద్రి మరియు నాగరాజ్ ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర రెడ్డి గారుకి,యువనేత వై.ప్రణయ్ రెడ్డి గారికి మరియు పార్టీ అగ్రనాయకత్వానికి,విడపనకల్ మండల వైసిపి నాయకులుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.బి పార్టీ బలోపేతానికి సమిష్టిగా శ్రమిస్తామని వారు ఈ సందర్భంగా తెలియజేశారు.

## సెన్సస్ సూపర్వైజర్లతో సమీక్షా సమావేశం నిర్వహించిన మున్సిపల్ కమీషనర్



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 20 (ప్రజా జ్యోతి)** బద్వేల్ పురపాలక సంఘ కార్యా లయం నందు మున్సిపల్ కమీ షనర్ గారి అధ్యక్షతన సెన్సస్ (జనగణన) సూ పర్వై జర్లతో ప్రత్యేక రివ్యూ మీటింగ్ నిర్వ హించడం జరిగింది. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ, సెన్సస్ ప్రక్రియను అత్యంత ఖచ్చితత్వంతో, పారదర్శకంగా మరియు నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, డేటా సేకరణ, నమోదు విధానం తదితర అంశాలపై పలు కీలక సూచనలు చేశారు. ప్రజల సమగ్ర వివరాలు సక్రమంగా నమోదు కావడానికి ప్రతి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, సెన్సస్ సూపర్వైజర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఎల్లార్తి దర్గాలో అనారోగ్యంతో మహిళ భక్తురాలు మృతి



**హోళగుంద, మే 20, ప్రజా జ్యోతి న్యూస్:-** రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన ఎల్లార్తి దర్గాలలో బుధవారం అనారో గ్యంతో మహిళ భక్తురాలు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు పాణ్యం మండలం కమ్మురాజుపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు భార్య లక్ష్మీదేవి (43) సం, గత రెండు సంవత్సరాలుగా ఆమె తీవ్ర అనారోగ్యంతో బాధపడుతు ఎల్లార్తి దర్గాలోని షేక్షావలి, షాషావలి దర్గాల్లో సేవలు చేసుకుంటూ ఉండేది. అయితే, ఇటీవల కాలంలో ఆమె ఆరోగ్యం మరింత క్షీణించడంతో బుధవారం మరణించడం జరిగిందని తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న టీడీపీ నాయకులు బి. మల్లికార్జున, మృతురాలి కుటుంబ సభ్యులకు, స్థానిక ఎస్సై కు సమాచారం అందించగా మృతురాలి భర్త వెంకటేశ్వర్లు లక్ష్మీదేవి మృతదేహాన్ని వారి స్వగ్రామమైన కమ్మురాజుపల్లికి తరలించారన్నారు. ఆమె మృతి పట్ల స్థానికులు నివాళులర్పించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలి





**ప్రాజెక్ట్ అధికారి శుభం నోఖ్వాల్,**

**చింతూరు మే 20 ప్రజాజ్యోతి** స్థానిక ఐటిడిఏ చింతూరు సమావేశ మందిరంలో బుధవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్ సెల్) కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఐటిడిఏ చింతూరు ప్రాజెక్ట్ అధికారి శుభం నోఖ్వాల్, సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా మొత్తం 61 అర్జీలు స్వీకరించబడినట్లు తెలియజేస్తూ, వాటిని ఆన్‌లైన్ ద్వారా సంబంధిత శాఖలకు పంపించి, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు. ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా, సమగ్రంగా పరిశీలించి తక్షణ పరిష్కారం అందించడం అధికారుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు.ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలు, నిబంధనలను కచ్చితంగా పాటిస్తూ అర్జీలను హేతుబద్ధంగా పరిశీలించాలని సూచించారు. ప్రజలకు పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు కృషి చేయాలని తెలిపారు. అదేవిధంగా ప్రతి బుధవారం నిర్వహించే గ్రీవెన్స్ కార్యక్రమానికి సంబంధిత అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని, గైర్హాజరైన పక్షంలో క్రమశిక్షణ చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ ఏపీవో శ్రీమతి . సిహెచ్ రామతులసి, జి. మురళి ( ట్రైబల్ వెల్ఫేర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్), పి. దేవరాజు ( జిసిసి డిఎం ), డా. యు. వెంకటేశ్వర్లు (అసిస్టెంట్ డైరెక్టర్, పశుసంవర్ధక శాఖ)లితో పాటు నాలుగు మండలాల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు, ఎంపీడీఓ లు, తహసీల్దారులు, సీడీపీఓ లు, ఎం ఈ ఓ లు, యం ఎ ఓ లు, ఫారెస్ట్ రేంజ్ అధికారులు, ఏపీఎం లు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని కార్యక్రమానికి హాజరైన అర్జీదారుల కోసం పథక నిర్వహణ అధికారులు చల్లని మజ్జిగ పానీయాన్ని ఏర్పాటు చేయగా, ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు.

# ప్రజలకోసం నిరంతరం శ్రమించిననేత!..





ప్రజాసమస్యల పరిష్కారంకోసం రాజీలేనిపోరాటం చేసినవ్యక్తి!..

**అమరజీవి కామ్రేడ్ కారం శిరమయ్య!.**

5వ వర్ధంతి సభలో!..నాయకులు!..

**వి.ఆర్.పురం,మే20(ప్రజాజ్యోతి ప్రతినిధి)**ప్రజలకోసం నిరంతరం శ్రమించిన నేత,సమస్యలు ఎక్కడ ఉంటేఅక్కడికివెళ్ళి ప్రజలపక్షాన నిలబడి,సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటం చేసిన నాయకులు,అమరజీవి మాజీ ఎంపిపి కారం. శిరమయ్యని, యు.టి.ఎఫ్,జిల్లా కార్యదర్శి సోడె నాగేశ్వ రావు, అన్నారు. బుధవారం మండలంలోని చిన్నమట్టపల్లి గ్రామంలో ఎం.పి.టి.సి పూనెం ప్రతీఫ్ కుమార్,అధ్యక్షతన మాజీ ఎం.పి.పి, కారం. శిరమయ్య,5.వ వర్ధంతిసభ జరిగింది.ఈసభలో నాగేశ్వరావు పాల్గొని మాట్లాడారు. అమరజీవి కామ్రేడ్ కారం శిరమయ్య,తన జీవిత కాలంలో ప్రజలకోసం చేసిన సేవలనుగుర్తు చేశారు. సి.పి. ఎం, పార్టీ,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సున్నం. రాజులు, మాట్లాడుతూ వి.ఆర్.పురం, మండలంలో సి.పి.ఎం పార్టీ విస్తరణకు శిరమయ్య,చేసిన త్యాగాలు, పోరాటాలు మారవలేనివన్నారు. నేటితరం యువతపార్టీకోసం, ప్రజలకోసం తమజీ వితాలను అర్పించిన అమరులను ఆదర్శంగా తీసుకొని పనిచేయాలని పిలుపు నిచ్చారు. ఈకార్యక్రమంలో ఎం.పి.పి కారం. లక్ష్మి,సి. పి.ఎం, పార్టీ మండల కార్యదర్శి పులి సంతోష్ కుమార్, మండల నాయకులు పంకు.సత్తిబాబు, కారం. సుందరయ్య, వడ్లాది.రమేష్,గుండిపుడి లక్ష్మణ్ రావు,మాజీ కోఆప్షన్ సభ్యులు ఎస్.కె.ఇబ్రహీం,సి.పి.ఎం,పార్టీ చిన్నమట్టపల్లి శాఖ కార్యాదర్శి కారం నర్సయ్య,మొట్టుం గంగరాజు, శిరమయ్య సతీమణి కారం ముత్తమ్మ,కుటుంబ సభ్యులు,పార్టీ కార్యకర్తలు, సానుభూతి పరులుతదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలకు అనుగుణంగా!..







**జన్ భాగీదారి అభియాన్ కార్యక్రమం**

**మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి ఇమ్మానియేల్ !..**

**వి.ఆర్.పురం,మే20(ప్రజాజ్యోతి ప్రతినిధి)**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యాలకు అనుగుణంగా,వి.ఆర్.పురం మండలంలో, జన్ భాగీదారి అభియాన్, కార్యక్రమం నిర్వహించడం జరుగుతున్నదని,మండల ప్రజాపరిషత్ అభివృద్ధి అధికారి పి.ఇమ్మానియేల్,స్పష్టంచేశారు. బుధవారం, కలెక్టర్, పోలవరం జిల్లా,ప్రాజెక్టు అధికారి ఐ.టి.డి.ఏ, చింతూరు ఆదేశాలమేరకు,ప్రధానమంత్రి జన్ -మన్, పథకాలకు సంబంధించిన గ్రామాలలో ది. 19.05.2026 నుండి 25.05.2026 వరకు జన్ భాగీదారి అభియాన్ కార్యక్రమం నిర్వహించవలసినదిగా ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి, పి. ఇమ్మానుయేల్, అధ్యక్షతన నిర్వహించబడుతున్నదన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ,మన మండలంలో మొత్తం 12 గ్రామాలలో జన్ భాగీదారి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా మొదటి రోజు వరరామచంద్రాపురం,మండలం, రామవరం పంచాయతీ పరిధిలోని సోములగూడెం,రామవరం, గ్రామా లలో కార్యక్రమం నిర్వహించడం జరిగిందని వివరించారు.కార్యక్రమ ముఖ్య ఉద్దేశం,"జన్ భాగీదారి"అంటే ప్రజల భాగస్వామ్యం,ప్రభుత్వ కార్యక్రమాలు,నిర్ణయాధికారంలో ప్రజలను భాగస్వాములను చేయడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని సూచించారు.జన్ భాగీదారి అభియాన్ జరుగుసమయంలో ప్రజల నుండి స్వీకరించిన ఫిర్యాదులకు త్వరితగతిన పరిష్కారంలభిస్తుంది.చిన్న ఫిర్యాదులను మండల స్థాయి అధికారులందరి సమక్షంలో,ఒక గంటలోపు అక్కడికక్కడే పరిష్కరించడం,జరుగుతుంది. స్వీకరించిన ఫిర్యాదులను వర్గీకరించి,తక్షణ చర్యకోసం ఫాస్ట్ ట్రాక్ పరిష్కార ఛానల్, ద్వారా సంబంధిత శాఖలకు వెంటనే ఫార్వర్డ్ చేయడం జరుగుతుందని తెలిపారు.ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై తమసమస్యలకు పరిష్కారం, పొందగలరని ఆయన కోరారు.ప్రస్తుతం వేసవికాలం కావున నీటిని పొదుపు చేయడం సంరక్షించడంలో, సామాన్య ప్రజలు,సంఘాలు అందరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు.మొత్తంగా ఈ జన్ భాగీదారి కార్యక్రమం "ప్రభుత్వ యత్నం - ప్రజల భాగస్వామ్యం" అనే నినాదంతో పనిచేస్తుందని,ఆయన తెలిపారు. ఈకార్యక్రమంలో తహసీల్దార్ సరస్వతీ, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు శ్రీమతి కారం లక్ష్మీ,తెలుగుదేశం పార్టీ పార్టీ మండల అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,మండల విద్యాశాఖాధికారి, సి.హెచ్.ఓ పవన్ కళ్యాణ్ ,పెసా ఉపాధ్యక్షులు, కార్యదర్శి, పంచాయతీ కార్యదర్శి,సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సంక్షేమాభివృద్ధికై రాష్ట్ర ప్రభుత్వం కృషి

**జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సురేష్**

**ధర్తీ ఆబ జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్" లో**

**భాగంగా నెరణికి తాండ గ్రామంలో పర్యటన సమస్యల పరిష్కారానికి హామీ**



**హోళగుండ, మే 20, ప్రజా జ్యోతి న్యూస్ -** గిరిజన గ్రామాల్లోని సమస్యలను పరిష్కరించడంతోపాటు, గిరిజనుల సంక్షేమాభివృద్ధికై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుబడి ఉన్నాయని జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సురేష్ పేర్కొన్నారు.గిరిజనుల సంక్షేమ అభివృద్ధికి కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ధర్తీ ఆబ జనజాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్"పథకంలో భాగంగా మండల పరిధిలోని నెరణికి తాండ గ్రామాన్ని ఆయన బుధవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సురేష్ మాట్లాడుతూ.. నెరణికి తాండ గ్రామంలో సుదీర్ఘకాలంగా ఉన్న తాగునీటి సమస్యను పరిష్కరించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు,విద్యాభివృద్ధి కార్యక్రమాలను అర్హులకు సమర్థవంతంగా అందేలా పూర్తి బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.ఈ సందర్భంగా తమ గ్రామంలో పర్యటించిన జిల్లా గిరిజన సంక్షేమ అధికారి సురేష్ ను గ్రామస్తులు శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## రహదారిపై భారీ చెట్టు కూలి ట్రాఫిక్ జామ్



**మే 20 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలంలోని వద్దిరాల నుండి గొల్లపల్లి వెళ్లే ప్రధాన రహదారిపై గురువారం సాయంత్రం భారీ చెట్టు ఒక్కసారిగా రోడ్డుమీద కూలిపోవడంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో రెండు వైపులా వాహనాలు నిలిచిపోయి భారీ ట్రాఫిక్ జామ్ నెలకొంది. సమాచారం తెలుసుకున్న స్థానిక గ్రామస్తులు, వాహనదారులు కలిసి ఎంతో కష్టపడి చెట్టును తొలగించే ప్రయత్నాలు చేపట్టారు. కొంతసేపు ప్రయాణికులు ఇబ్బందులు పడగా, రహదారిపై నిలిచిపోయిన లారీలు, కార్లు, బైకులు భారీగా కనిపించాయి. గ్రామస్తుల సహకారంతో చెట్టు కొంతవరకు తొలగించడంతో ట్రాఫిక్ నెమ్మదిగా పునరుద్ధరించబడింది. ఈ ఘటనతో ప్రయాణికులు అప్రమత్తంగా ప్రయాణించాలని స్థానికులు సూచించారు.

## పభుత్వ ఐటీఐ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**మైలవరం మే 20 ప్రజా జ్యోతి న్యూస్** మైలవరం ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ రఘు రామిరెడ్డి తెలిపారు. ఐటీఐ కోర్సుల్లో చేరదలచిన ఆసక్తిగల విద్యార్థులు ఈ నెల 30వ తేదీ లోపు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు అధికారిక వెబ్‌సైట్ ఙఖుఎఎఅం ౦ఆశీఅం.ఖజూ.స్త్రశీజ.ఆఅ ద్వారా సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు జూలై 2వ తేదీ నుంచి సర్టిఫికెట్ వెరిఫికేషన్‌తో పాటు కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ప్రవేశాలకు సంబంధించిన మరిన్ని వివరాల కోసం విద్యార్థులు మైలవరం ప్రభుత్వ ఐటీఐ కళాశాలను సంప్రదించాలని ప్రిన్సిపల్ కోరారు.

## భర్త వేధింపుల కేసులో అరెస్ట్

**- ఆత్మహత్యలకు పాల్పడవద్దని పోలీసుల విజ్ఞప్తి**



**కూనవరం, మే 20 (ప్రజాజ్యోతి):** కూనవరం మండలం టేకులబోరు గ్రామానికి చెందిన బొడ్డు సంధ్య ఆత్మహత్య ఘటనలో పోలీసులు కీలక చర్యలు చేపట్టారు. ఈ నెల 17న భర్త వేధింపులు భరించలేక సంధ్య ఉరివేసుకుని మృతి చెందిన విషయం తెలిసిందే. పోలీస్ ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు వి.ఆర్.పురం ఎస్ఐ (ఇన్‌చార్జ్ కూనవరం పీఎస్) సిబ్బందితో కలిసి భర్త బొడ్డు అఖిల్‌ను అరెస్ట్ చేసి సిఆర్.ఎన్ఓ.20/2026, యు/ఎస్ 85, 108 బిఎన్ఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఇటీవల కుటుంబ కలహాలు, భర్త లేదా అత్తమామల వేధింపుల కారణంగా మహిళలు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో అధికారులు ఆందోళన వ్యక్తం చేశారు.ఇలాంటి పరిస్థితుల్లో ఆత్మహత్యలకు పాల్పడకుండా ధైర్యంగా చట్టాన్ని ఆశ్రయించాలని సూచించారు. వేధింపులు మితిమీరినప్పుడు సమీప పోలీస్ స్టేషన్, మహిళా పోలీస్ స్టేషన్ లేదా మహిళా పోలీసులను సంప్రదించాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 100 నంబర్‌కు కాల్ చేస్తే పోలీసులు తక్షణమే స్పందించి రక్షణ కల్పిస్తారని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారానికి కౌన్సిలింగ్ సేవలు కూడా అందుబాటులో ఉన్నాయని, మహిళల రక్షణకు చట్టాలు కఠినంగా అమల్లో ఉన్నాయని పోలీసులు తెలిపారు.మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి న్యాయం కోసం పోరాడాలని విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే ఎంజీఆర్ కి ఘన సన్మానం

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం** నీలమణి దుర్గ అమ్మవారి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే ఎంజీఆర్ కి ఆలయ కమిటీ ఘన సన్మానం. నియోజకవర్గం కార్యాలయంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు కి ఆలయ చైర్మన్, కార్యవర్గ సభ్యులు కృతజ్ఞతాభివందనం తెలియజేసార. ఉత్కలాంధ్రుల ఆరాధ్య దైవం నీలమణి దుర్గ అమ్మవారి ఆలయ అభివృద్ధికి రూ.50 లక్షల నిధుల మంజూరుపై హర్షం వ్యక్తం చేసిన ఆలయ కమిటీ సభ్యులు. పాతపట్నం నియోజకవర్గం ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన శ్రీ శ్రీ శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి ఆలయ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50,00,000/- లక్షల నిధులు మంజూరు చేసిన సందర్భంగా ఆలయ చైర్మన్ మరియు కార్యవర్గ సభ్యులు పాతపట్నం నియోజకవర్గ కార్యాలయంలో శాసనసభ్యులు మామిడి గోవిందరావు గారిని ఘనంగా సన్మానించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, గత అసెంబ్లీ సమావేశాల అనంతరం దేవాదాయ శాఖ మంత్రివర్యులు ఆనం రామనారాయణ రెడ్డి గారిని కలిసి ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఎంజీఆర్ గారు చేసిన కృషి ఫలితంగానే ఈ నిధులు మంజూరయ్యాయని



తెలిపారు.ముఖ్యమంత్రి గౌరవ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు వెంటనే స్పందించి నిధులు విడుదల చేయడం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆలయ అభివృద్ధితో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించబడటంతో పాటు పాతపట్నం ఆధ్యాత్మిక వైభవం మరింత పెరుగుతుందని ఎమ్మెల్యే ఎంజీఆర్ గారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే గారికి శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.లి

# నాసిరకంగా గొల్లప్రోలు మండల పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు

## కాంట్రాక్టర్ నిర్వాకంపై ప్రజల ఆగ్రహం





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)** గొల్లప్రోలు మండల పరిషత్ కార్యాలయం వద్ద జరుగుతున్న షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు నాసిరకంగా జరుగుతుండడంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండల పరిషత్ నిధులు 25 లక్షల రూపాయలతో స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఐదు షాపులు వచ్చేలా షాపింగ్ కాంప్లెక్స్ నిర్మిస్తున్నారు.ఒక్కొక్క షాపుకు 5 లక్షల చొప్పున కాంప్లెక్స్ నిర్మాణానికి నిధులు కేటాయించుగా సదరు పనులను మండల పరిధి చెందుర్తి గ్రామానికి చెందిన ఒక వైసీపీ నాయకుడికి అప్పగించారు. ఎస్టిమేషన్ కు అనుగుణంగా పనులను నాణ్యతతో చేపట్టవలసిన సదరు కాంట్రాక్టర్ నిర్మాణంలో నాసిరకం మెటీరియల్ వినియోగిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రస్తుతం నిర్మాణ పనులు బేస్మెంట్ లెవెల్ కి రాగా ఇసుకతో నింపవలసిన పునాదులను (బేస్మెంట్) వేస్ట్ మట్టితో నింపి పైన కొంతమేర ఇసుక కప్పడం పై స్థానికులు మండిపడుతున్నారు. అలాగే కాంప్లెక్స్ నిర్మాణంలో వినియోగించిన సిమెంటు,ఇనుము, ఇటుకలో కూడా నాణ్యత లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. బేస్మెంట్లో ఇసుకకు బదులు మట్టితో పూడ్చడం,నీటితో గళాయించకపోవడంతో నిర్మించిన కొద్ది రోజులకే షాపింగ్ కాంప్లెక్స్ కు పగుళ్లు ఏర్పడి శిథిలావస్థకు చేరుకునే ప్రమాదం ఉందని పలువురు తెలిపారు.అధికారులు పట్టించుకోకపోవడంతో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు నిర్వహిస్తున్నట్లు తెలియ వచ్చింది.పిఠాపురంలో జనసేన పార్టీని ఓడించేందుకు ఓటుకు మూడు వేలు చొప్పున పంపిణీ చేయించిన ఇతగాడు మండల పరిషత్ కార్యాలయాన్ని అడ్డాగా చేసుకొని కోట్లాది రూపాయలు వర్కులు లోపభూయిష్టంగా నిర్వహించి పెద్ద ఎత్తున అవినీతి సొమ్ము వెనకేసుకున్నట్లు తెలియ వచ్చింది. ప్రస్తుతం ఈ వైసీపీ నాయకుడు ఏపీ,ఏకే మల్లవరం గ్రామాలలో స్థానికులకు సొమ్ములు చెల్లించడం ద్వారా కోటి రూపాయలతో చేపడుతున్న రెండు చెరువుల అభివృద్ధి పనులు చేజిక్కించుకొన్నట్లు సమాచారం.షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంతో పాటు చెరువుల అభివృద్ధి పనులు,సీసీ మెటల్ రోడ్ల నిర్మాణ పనులు నిర్వహిస్తున్నాడు. ప్రభుత్వం మారినా అధికారి పార్టీ నాయకులకు దీటుగా అధికారులను గుప్పెట్లో పెట్టుకుని సదరు వైసీపీ నాయకుడు చక్రం తిప్పుతుండడంపై పలువురు ముక్కున వేలేసుకుంటున్నారు.

# అనుమతులు లేని ఎన్.ఆర్.ఐ రక్షంద జూనియర్ కళాశాలలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

**విద్యను వ్యాపారంగా మార్చిన ఎన్.ఆర్.ఐ రక్షంద అక్రమ కళాశాలల ను సీజ్ చేయాలి**

**విద్యాశాఖ ఎక్కడ.. అక్రమ కళాశాలలపై ఎందుకు మౌనం**

**ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఆధ్వర్యం లో డిప్యూటీ తాసిల్దార్ లక్ష్మీనారాయణ కి వినతిపత్రం**




**గుంతకల్లు మే 20 (ప్రజా జ్యోతి):** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పి.డి.ఎస్.యు) ఆధ్వర్యంలో గుంతకల్లు పట్టణంలో ముంద స్తు అడ్మిషన్లు సేకరిస్తు, అనుమతులు లేకుండా నడుపుతున్నటువంటి ఎన్.ఆర్.ఐ. రక్షంద కళాశాలల పై చర్యలు తీసుకోవాలని ఆర్డిఓ కార్యాలయం చాంబర్ దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించి. అనంతరం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్ర మాన్ని ఉద్దేశించి పి.డి.ఎస్. యు నియోజకవర్గ కార్యదర్శి వి.వినోద్ మాట్లాడుతూ గుంతకల్లు పట్టణంలో ఉన్న టువంటి ఎన్.ఆర్.ఐ రక్షంద కళాశాలలో అనుమతు లేకుం డా గుంతకల్లు పట్టణంలో విచ్చలవిడిగా బరితెగించి అకాడమికర్ స్టార్ట్ కాకున్న ముందే గడప గడప తిరుగు తు ముందస్తు అడ్మిషన్లు సేకరిస్తున్నరూ. అదేవిధంగా పట్టణంలో సోషల్ మీడియా వేదికగా పాంప్లెట్లను పబ్లిసిటీ చేసుకుంటూ మా యొక్క కళాశాల ఫ్యాకల్టీ బాగుంటుం ది, అంటూ ఒక కళాశాల చేస్తే. ఆ యొక్క కళాశాల యొక్క ఫ్యాకల్టీ బాగుండదు మా యొక్క కళాశాల యొక్క ఫ్యాకల్టీ బాగుంటుందంటూ, పోటాపోటీగా దిగుతూ గుంత కల్లు పట్టణంలో ఉన్నటువంటి పేద ప్రజల దగ్గరికి వెళ్లి విద్యా ర్థుల యొక్క తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి వాళ్ళ ను కళాశాలలో చేర్పించుకునే విధంగా చేస్తున్నారు. ఎన్.ఆర్.ఐ, రక్షంద జూనియ ర్ కళాశాలలకు సరైనటువంటి మౌలిక సదుపాయాలు లేని పక్షం ఉంది. ఎటువంటి అను మతులు లేకుండా.సరైన మౌలిక సదుపాయాలు కూడా లేని కళాశాలలకు మన అనంతపురం జిల్లా ఆర్.ఐ.ఓ హపూర్వ మైనటువంటి ప్రేమ చూపించి. వాళ్లకు పర్మిషన్లు ఇవ్వడం జరిగింది. కావున మీరు తక్షణమే ఆ యొక్క కళాశాలల పైన తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. లేని పక్షంలోన వందలాదిమంది విద్యార్థులను కలుపుకొని ఆర్డిఓ కార్యాలయం దగ్గర ప్రత్యేక నిరసన కార్యక్రమా లకు శ్రీకారం చుడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో పి.డి.ఎస్.యు గుంతకల్లు పట్టణ నాయకులు రాజేష్, సాయి,అరవింద్, పి.కమల్, ప్రభాస్, ఫిరోజ్, మనోజ్, సంతోష్, వినయ్, పవన్ తదితర నాయకులు పాల్గొనడం జరిగింది.

# డ్రైనేజీ సమస్య ను పరిశీలించిన డిప్యూటీ ఎంపీడీవో నీలావతి



**కంబదూరు, మే 20:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్** కంబదూరు మండల పరిధిలోని నూతమడుగు గ్రామంలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని గ్రామస్తులు డిప్యూటీ ఎంపీడీవో నీలావతికి ఫోన్ ద్వారా సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఆమె గ్రామానికి చేరుకొని సమస్య ఉన్న ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. గ్రామ ప్రజలను కలిసి డ్రైనేజీ సమస్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఆమె శ్రద్ధగా విన్నారు. సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ మండలంలో ఎక్కడ సమస్యలు ఉన్నా అక్కడికి చేరుకొని సేవలు అందించడం అభినందనీయమని గ్రామస్తులు తెలిపారు.

# గుంతకల్లు పట్టణంలో నిరుపేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఎమ్మెల్యేకు అఖిల భారత రైలు కూలీ సంఘం వినతి



**గుంతకల్లు, మే 20 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణం మరియు కసాపురం గ్రామం, గుత్తి పరిధిలో నివసిస్తున్న నిరుపేదలకు వెంటనే ఇళ్ల పట్టాలు మంజూరు చేసి ఇల్లు కట్టియాలని అఖిల భారత రైలు కూలీ సంఘం (ఏ.వి.కె.ఎం.ఎస్) జిల్లా కమిటీ నాయకులు తిరుపతి రామాంజినేయులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ను కలిసి వినతిపత్రం అందజేశా రు. రామాంజనేయులు మాట్లాడుతూ పట్టణ పరిధిలో అనేక నిరుపేద కుటుంబాలు సొంత ఇల్లు లేకుండా చాలా సంవత్సరాలుగా అద్దె ఇళ్లలో లేదా తాత్కాలిక గుడిసెల్లో జీవిస్తున్నారని తెలిపారు. కూలీ పనులు చేసుకుంటూ జీవించే ఈ కుటుంబాలు అద్దె చెల్లించలేక తీవ్రమైన ఇబ్బం దులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే ఆర్డీవో మరియు తహసీల్దా ర్ కార్యాలయాలకు పలుమార్లు వినతిపత్రాలు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేద ని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నిరుపేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు ఇస్తామ ని చెప్పినా అమలు జరగలేద ని అన్నారు. కాబట్టి గుంతక ల్లు పట్టణంలోని నిరుపేద కుటుంబాలను గుర్తించి వెంట నే ఇళ్ల స్థలాలు కేటాయించి పట్టాలు మంజూరు చేయాల ని ఎమ్మెల్యే ద్వారా ప్రభుత్వా న్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ.వి.కె.ఎం.ఎస్ జిల్లా కమిటీ సభ్యులు బి. దస్తగిరమ్మ, ఎస్. అరుణ, సి. సంజప్ప, ఎం. పార్వతి, వి. నందిడెయ్య, బి. హరిత, బి.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం

**- ఆర్డీవో గ్లోరియా**




**బాపట్ల మే 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ఓటర్ల జాబితా పూర్తిస్థాయిలో ఖచ్చితంగా ఉండేలా ప్రత్యేక చర్యలు చేపడు తున్నట్లు బాపట్ల ఆర్డీవో గ్లోరియా తెలిపారు. జూన్ 5వ తేదీ నుంచి ప్రారం భమయ్యే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమగ్రంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీల సహకారం అవసరమని ఆమె పేర్కొన్నారు.బాపట్ల తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశానికి ఆర్డీవో అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా ప్రతి అర్హుడికి ఓటు హక్కు కల్పించే దిశగా ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు, చిరునామా మార్పులు, మరణించిన వారి పేర్ల తొలగింపు, ఇతర సవరణలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు చెప్పారు.ఓటర్ల జాబితా ప్రజాస్వామ్యానికి అద్దం పట్టేదని, అందులో ఖచ్చితత్వం అత్యంత కీలకమని ఆర్డీవో పేర్కొన్నారు. ప్రతి రాజకీయ పార్టీ తమ బూత్ స్థాయి ప్రతినిధుల ద్వారా జాబితాను పరిశీలించి అవసరమైన సూచనలు అందించాలని కోరారు. ప్రజలకు అవగాహన కల్పిస్తూ అర్హులైన ప్రతి ఒక్కరూ తమ పేర్లు నమోదు చేసుకునేలా సహకరించాలని సూచించారు.ఈ సమావేశంలో బాపట్ల, కర్లపాలెం, పిట్టలవారిపాలెం తహసీల్దార్లు, మున్సిపల్ కమిషనర్, ఎన్నికల విభాగం అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను సమన్వయంతో విజయవంతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# పి. అంకంపాలెంలో ఘనంగా 'స్వచ్ఛ పదం' కార్యక్రమం





**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంపీటీసీ శ్రీనివాస్ యాదవ్, లిజిల్లా, మండల స్థాయి అధికారులులి**

**(జీలుగుమిల్లి / ప్రజా జ్యోతి)**ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ప్రతి బుధవారం గ్రామ పంచాయతీల్లో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'స్వచ్ఛ పదం' కార్యక్రమం పి. అంకంపాలెం గ్రామంలో ఘనంగా జరిగింది. గ్రామాల్లో పారిశుధ్యాన్ని మెరుగుపరచడం, ప్రజారోగ్యాన్ని కాపాడటమే ధ్యేయంగా ఈ ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్‌ను చేపట్టారు.

అధికారుల పర్యవేక్షణ - ప్రజాప్రతినిధుల భాగస్వామ్యం. ఈరోజు జరిగిన 'స్వచ్ఛ పదం' కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి , మండల పరిషత్ అభివృద్ధి అధికారి , మరియు ఏపీఆర్‌డీవో స్వయంగా పాల్గొని పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమానికి పి. అంకంపాలెం ఎంపీటీసీ శ్రీనివాస్ యాదవ్ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అధికారులతో కలిసి ఆయన గ్రామంలోని పలు వీధుల్లో పర్యటించి, పారిశుధ్య స్థితిగతులను పరిశీలించారు. అనంతరం స్వయంగా శ్రమదానంలో పాల్గొని పరిసరాల పరిశుభ్రతపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్ల సేవల ప్రశంసనీయం. ఈ కార్యక్రమంలో పి. అంకంపాలెం గ్రామ సచివాలయ సిబ్బంది మరియు ఆశా వర్కర్లు అత్యంత చురుగ్గా పాల్గొన్నారు. గ్రామంలోని డ్రైనేజీ కాలువల పూడికతీత, వీధుల శుభ్రత, బ్లీచింగ్ పౌడర్ చల్లడం వంటి పనులను పర్యవేక్షించారు. దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను, తడి-పొడి చెత్త వేరు చేయడంపై ప్రజలకు వివరించారు.

పరిశుభ్రమైన గ్రామమే మన

**లక్ష్యం: ఎంపీటీసీ శ్రీనివాస్ యాదవ్**

ఈ సందర్భంగా ఎంపీటీసీ శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... "గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు ప్రతి బుధవారం గ్రామాల్లో నిర్వహిస్తున్న 'స్వచ్ఛ పదం' కార్యక్రమం ద్వారా పి. అంకంపాలెంను ఆదర్శవంతమైన, పరిశుభ్రమైన గ్రామంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ఈ పారిశుధ్య యజ్ఞంలో అధికారులు, సచివాలయ సిబ్బంది, ఆశా వర్కర్లతో పాటు ప్రతి ఒక్క గ్రామస్థుడు భాగస్వామ్యం కావాలి. మన ఇళ్లతో పాటు మన వీధులను కూడా శుభ్రంగా ఉంచుకుంటేనే వ్యాధుల బారిన పడకుండా ఉంటాం." ?ఈ కార్యక్రమంలో పి. అంకంపాలెం గ్రామ సచివాలయ ఉద్యోగులు, ఆశా కార్యకర్తలు, పారిశుధ్య కార్మికులు మరియు స్థానిక గ్రామ ప్రముఖులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.

# మహిళలపై జరుగుతున్న నేరాలపై అవగాహన






**మీ రక్షణ -- మా బాధ్యత" కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర రెడ్డి, కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్**

**ఎమ్మిగనూరుమే 20(ప్రజా జ్యోతి):** పట్టణంలోని వెంకటాపురం కాలనీలో మహిళలపై జరుగుతున్న నేరాలపై అవగాహన కల్పించేందుకు "మీ రక్షణ -- మా బాధ్యత" కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర రెడ్డి గారు మరియు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ సంయుక్తంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ భార్గవి గారు బాలికల విద్య ప్రాముఖ్యత, బాల్య వివాహాల నివారణ, లైంగిక వేధింపుల నుండి రక్షణ, భద్రత మరియు చట్టపరమైన అవగాహనపై వివరించారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ, బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, మహిళల హక్కులు, మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, సైబర్ నేరాల నివారణపై సమగ్రంగా వివరించారు. అవసరమైతే పోలీస్ స్టేషన్లలో కౌన్సెలింగ్ సదుపాయం అందుబాటులో ఉంటుందని తెలిపారు. అత్యవసర సహాయం కోసం 112, మహిళల సహాయ హెల్ప్‌లైన్ 181, మహిళల భద్రత కోసం 1091, బాలల సహాయానికి 1098, సైబర్ మోసాల కోసం 1930 నంబర్లకు వెంటనే సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, నేటి బాలికలు విద్య ద్వారా ప్రపంచవ్యాప్తంగా అత్యున్నత ఫలితాలు సాధిస్తూ అన్ని రంగాల్లో విశేష ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. ఆత్మగౌరవం, అవగాహన, ధైర్యంతో మహిళలు తమ హక్కులను తెలుసుకుని మరింత సురక్షితంగా ముందుకు సాగగలరని పేర్కొన్నారు. బాల్య వివాహాలు, బాలలపై వేధింపులు మరియు మహిళలపై నేరాలను అరికట్టడంలో ఇలాంటి అవగాహన కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా ఎస్పీ, డీఎస్పీ, ఎమ్మిగనూరు రూరల్ సీఐ, టౌన్ ఎస్ఐ, నందవరం ఎస్ఐ, మున్సిపల్ కమిషనర్, ఎమ్మిగనూరు ఎంఆర్వో, రాష్ట్ర కుర్నీ కార్పొరేషన్ చైర్మన్, టీడీపీ పట్టణ అధ్యక్షుడు, బీజేపీ అసెంబ్లీ కో-కన్వీనర్, వీఎచ్‌పీ నాయకులు, మహిళా ప్రతినిధులు మరియు స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బక్రీద్ పండగ సందర్భంగా చాగలమర్రి పోలీస్ స్టేషన్లో పీస్ కమిటీ మీటింగ్







**చాగలమర్రి , మే 20( ప్రజాజ్యోతి న్యూస్ ) ;**బక్రీద్ పండగ సంధర్భంగా పీస్ కమిటీ మీటింగ్ లో రూరల్ సిఐ బి.వి రమణ మాట్లాడుతూ చాగలమర్రి పట్టణములో బక్రీద్ వంటి ముఖ్యమైన పండుగలను పరస్పర గౌరవంతో జరుపుకోవడం సమాజంలో ఐక్యతకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. పండుగ రోజుల్లో ఎలాంటి వదంతులు నమ్మవద్దని.. సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలను పట్టించుకోవద్దని సూచించారు. ఎస్సై రాజారెడ్డి మాట్లాడుతూ అనుమానస్పద వ్యక్తుల సమాచారం తెలిస్తే సమీప పోలీస్ స్టేషన్?లో లేదా పోలీస్ అధికారులకు తెలియజేయాలని కోరారు. చాగలమర్రి మండలంలో శాంతిపూర్వక వాతావరణం కొనసాగేందుకు పోలీసు శాఖ పూర్తి సహకారం అందిస్తుందని ఎస్సై రాజారెడ్డి పేర్కొన్నారు. ముస్లిం మత పెద్దలు సైతం పట్టణంలో శాంతిసామరస్యాలను కాపాడేందుకు తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. సమావేశంలో ఆళ్ళగడ్డ రూరల్ సిఐ బి.వి రమణ , ఎస్సై రాజారెడ్డి ,ప్రభుత్వ ఖాజీ యూనస్ , పార్లమెంట్ బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు , జెట్టి నాగరాజు , గుత్తి నరసింహులు , వీరంరెడ్డి విజయభాస్కర్ రెడ్డి , హిందూ ముస్లిం సోదరులు , తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన బంద్

**మెడికల్ షాపులను మూసిన మందుల షాపు యజమానులు**

**చాగలమర్రి , మే 20( ప్రజాజ్యోతి న్యూస్) ;** తమ డిమాండ్ల సాధన కోసం అఖిలభారత కెమిస్ట్, డ్రగ్గిస్ట్ సంఘం పిలుపుమేరకు బుధవారం నిర్వహించిన బంద్ ప్రశాంతంగా ముగిసింది. స్వచ్ఛందంగా మెడికల్ షాపులను తెరవకుండా మూసి వేయడం జరిగింది. ఈ సందర్భంగా మెడికల్ షాప్ యజమానులు మాట్లాడుతూ ఆన్లైన్ ఔషధ విక్రయాలపై రాము పోరాటం చేస్తున్నామని తెలిపారు. కోవిడ్ సమయంలో కేంద్రం ఇచ్చిన ఆదేశాలను రద్దు చేయాలన్నారు. ఆన్లైన్ సేవలో నకిలీ ప్రమాదకర మందులను సరఫరా చేస్తూ ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారని ఆన్లైన్ సేవలను రద్దు చేయాలన్నారు. బంద్ కార్యక్రమంలో ఇటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా బంద్ నిర్వహించారు. ఈ సమ్మెలో అపోలో, ఫార్మసీ, మెడ్ ప్లస్, తదితర మందుల షాపు యజమానులు తోమంద్రు రామకృష్ణ బాబు,




నాగేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు

## జూనియర్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా రక్తదానం




**గుంతకల్లు మే 20 (ప్రజా జ్యోతి):** టాలీవుడ్‌లో అగ్ర హీరోల్లో ఒకరిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ టైగర్ ఎన్టీఆర్ ఈరోజు (మే 20) తన 43వ పుట్టిన రోజును జరుపుకుంటున్న నందమూరి కుటుంబ వారస త్వాన్ని కొనసాగిస్తూ సినీ రంగంలో అడుగుపెట్టిన ఆయన, తన అద్భుత నటన, డ్యాన్స్, డైలాగ్ డెలివరీతో కోట్లాది మంది అభిమానుల ను సంపాదించారు. అదే సందర్భంలో అనంతపురం జిల్లా గుంతకల్లు పట్టణంలోని గోపి బ్లడ్ బ్యాంక్ కాంప్లెక్స్ లో ఎన్టీఆర్ 43వ పుట్టినరోజు సందర్భంగా లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో రంజాన్ పకీరప్ప, కురువ తిమ్మప్ప, రక్తదాన శిబిరం పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానులు మాట్లాడుతూ.నందమూరి అభిమానులు అంటే కేవలం సినిమా వేడుకలకే పరిమితం కాకుండా, సమాజం పట్ల బాధ్యతతో ప్రమాద సమయం లో, ఆపద సమయంలో ఒక వ్యక్తి జీవితాన్ని కాపాడేటటు వంటి రక్తదానం హిందూ, ముస్లిం యువతీ యువకులు రాజకీయాలకు, కుల మతాల కు అతీతంగా సేవా కార్యక్ర మాలు చేపట్టడం నిజంగా అభినందనీయం. "రక్తదానం - ప్రాణదానం" అనే నినాదాన్ని నిజం చేస్తూ, ఒకరి ప్రాణాన్ని కాపాడేందుకు ముందుకు వచ్చిన ప్రతి అభిమానిని మనస్ఫూర్తిగా అభినందిస్తు న్నాను ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో శేఖర్, శివలింగ, నందకిషోర్, సింహాద్రి, గోల్డ్ రఫీ, మస్తాన్, ఆనందబాబు, కిషోర్, ఎన్టీఆర్ అభిమాను లు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంధన పొదుపులో బాపట్ల ఎమ్మెల్యే వేగేశన విశేష చొరవ



**బాపట్ల మే 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** దేశ అభివృద్ధిలో ఇంధన పొదుపు, పర్యావరణ పరిరక్షణ కీలకమని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పదేపదే పిలుపునిస్తూ వస్తున్నారు. ఆ పిలుపును కార్యరూపంలో చూపిస్తూ బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు వినూత్న చర్యతో అందరి దృష్టిని ఆకర్షించారు. ఇంధన వినియోగాన్ని తగ్గించి, పర్యావరణానికి మేలు చేసే ప్రత్యామ్నాయ వాహనాల వినియోగాన్ని ప్రజల్లో ప్రోత్సహించాలనే ఉద్దేశంతో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు ఈరోజు తన అధికారిక కార్యక్రమాలకు ఎలక్ట్రిక్ స్కూటర్‌పైనే హాజరయ్యారు. సాధారణంగా ప్రజాప్రతినిధులు భారీ కాన్వాయ్‌లతో తిరిగే పరిస్థితుల్లో, ప్రజలకు ఆదర్శంగా నిలుస్తూ ఆయన సాధారణతకు ప్రాధాన్యం ఇవ్వడం విశేషంగా మారింది. బాపట్ల నియోజకవర్గంలోని పలు కార్యక్రమాలకు ఎలక్ట్రిక్ వాహనంపై వెళ్లిన ఎమ్మెల్యేను చూసిన ప్రజలు ఆసక్తిగా స్పందించారు. యువతలో పర్యావరణ చైతన్యం పెంపొందించేందుకు, పెట్రోల్-డీజిల్ వినియోగాన్ని తగ్గించేందుకు ఇలాంటి చర్యలు ఎంతో ఉపయోగపడతాయని పలువురు అభిప్రాయపడ్డారు. కాలుష్య నియంత్రణ, ఇంధన పొదుపు, భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన వాతావరణం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలు కూడా సాధ్యమైనంత వరకు ఎలక్ట్రిక్ వాహనాలు, పర్యావరణ హిత మార్గాలను ఎంచుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. మార్పు మన నుంచే ప్రారంభం కావాలి అనే సందేశాన్ని తన ఆచరణ ద్వారా ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు స్పష్టంగా చాటిచెప్పారని స్థానికులు అభినందిస్తున్నారు.

## చెంచుకాలనిలో ట్రాన్సెక్ట్ వాక్ ......



**చాగలమర్రి , మే 20( ప్రజాజ్యోతి న్యూస్ ;** చాగలమర్రి పట్టణంలోని చాగలమ్మ చెంచు కాలనీలో జెన్ బాగీదారి కార్యక్రమంలో భాగంగా ట్రాన్సెక్ట్ వాక్ ర్యాలీ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులైన చెంచులకు కల్పిస్తున్న సౌకర్యాలు సంక్షేమ పథకాల గురించి చెంచులకు అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. 21న ఏవైనా సమస్యలు ఉంటే తమ సమస్యలను వినతి పత్రాలతో కాలానికి వచ్చే అధికారులకు అందజేయాల్సి ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జీఎస్ డబ్ల్యూఎస్ ఎంపిడివో తారాకేశ్వరి , హౌసింగ్ ఎ ఈ నవీన్ , పంచాయతీ కార్యదర్శులు సుజాత , మహబూబ్ భాష , ఐటిడిఎసిసి రమణ , అంగన్వాడి టీచర్ సుజాత , సచివాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# దువ్వూరు లోప్రశాంతంగా మెడికల్ షాపులు బంద్






**దువ్వూరు,మే20( ప్రజా జ్యోతి)** అఖిల భారత కెమిస్టుల సమాఖ్య ఆధ్వర్యంలో దువ్వూరులో ఆల్ ఇండియా మెడికల్ స్టోర్ బంద్ సందర్భంగా బుధవారం దువ్వూరు మండలంలోని మెడికల్ షాపులు మూతవేశారు. నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న ఆన్‌లైన్ మెడిషన్ విక్రయాలను నిరసిస్తూ దువ్వూరులో మెడికల్ షాపులు మూసివేశారు. మెడికల్ షాపు యజమానులు నినాదాలు చేస్తూ పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.అనంతరం దువ్వూరు మండల తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంజీవ రెడ్డి కు వినతిపత్రం అందజేశారు.దువ్వూరు కెమిస్ట్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ అధ్య క్షులు ఈపూరి సత్యనారాయణ,సెక్రటరి రవ్వ అశోక్ కుమార్, ట్రేజరర్ అమీర్ బాషా మెడికల్ స్టోర్ యజమానులు అందరూ మాట్లాడుతూ ఆన్లైన్లో మెడిసిన్ అమ్మకాలతో యువత డ్రగ్స్ కి బానిసలు అవుతారన్నారు. అక్రమ డిస్కౌంట్లతో ప్రజల ఆరోగ్యాన్ని ప్రమాదంలో నెట్టు తున్నారని తెలిపారు.నకిలీ మం దులకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నారన్నారు.నకిలీ మందుల అమ్మకాన్ని నివారించాలని. డిమాండ్ చేస్తూ బంద్ నిర్వహించారు.నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న వాటిని అరికట్టడానికి భారత కెమిస్ట్స్, డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ మరియు కడప జిల్లా కెమిస్ట్స్,డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ పిలుపు మేరకు శాంతియుతంగా బంద్ నిర్వహించినట్లు తెలిపారు.ప్రజలకు అత్యవసర మెడిసిన్ ఇవ్వడానికి అందుబాటులో ఉంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో దువ్వూరు మెడికల్ స్టోర్ యజమానులుదస్తగిరి జయకృష్ణ, షబ్బీర్, సుబ్బు,మస్తాన్, దిలీప్, శివ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కలప రవాణాకు అడ్డేది





యథేచ్ఛగా ఇటుక బట్టీలకు తరలింపు-పట్టించుకోని ఫారెస్ట్ అధికారులు.

ఇటుక కాలాలంటే - చెట్టు చావాలా !జీవరాశులకు ప్రాణ వాయువు అయినా చెట్లను

నరికి సొమ్ము చేసుకుంటున్న అక్రమణా దారులు

**ఎమ్మిగనూరు మే 20 (ప్రజా జ్యోతి):** లక్షల జీవరాశులకు ప్రాణవాయువు అయినటువంటి చెట్లను కొంతమంది అక్రమణదారులు ఫారెస్ట్ అధికారుల పర్మిషన్ లేకుండా వృక్షాలను తొలగించి అడవి తల్లికి కన్నీరు పెట్టిస్తున్నారు. సంబంధిత అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు అని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు. వివరాల్లోకెళితే నందవరం మండల పరిధిలోని ఆయా గ్రామాలలో చెట్లను నరికి యదేచ్ఛంగా ఇటుకుల బట్టిలకు అమ్మి సొమ్ము చేసుకుంటున్నారని బలంగా వినిపిస్తున్నాయి. చెట్లను అనుమతి లేకుండా నరకడం మరియు అక్రమంగా కలప రవాణా చేయడం భారతదేశంలో తీవ్రమైన శిక్షార్హమైన నేరం.

**అనుమతులు తప్పనిసరి**

ఏదైనా చెట్టును నరకాలంటే సంబంధిత అటవీ శాఖ, రెవెన్యూ శాఖ లేదా గ్రామ పంచాయతీ నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలి. ఏ అనుమతులు లేకుండా ఏదేచ్ఛంగా అక్రమ రవాణా చేస్తున్నారు.ఇప్పటికే ఆక్సిజన్ కలుషితమై అనేక రోగాలతో ఇబ్బందులు పడుతున్న మానవాళికి ప్రాణవాయువు అయినటువంటి వృక్షాలను నాశనం చేస్తున్న అధికారులుచూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరు ఆగమ్యకోచరంగా ఉంది.ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి వృక్షాలను కాపాడవలసిన అవసరం ఎంతైనా ఉంది. లేనిపక్షంలో ప్రాణవాయువును డబ్బు పెట్టి కొనవలసి వచ్చినా ఆశ్చర్య పోవాల్సిన అవసరం లేదు అని ప్రజలు చర్చించుకుంటున్నారు. అక్రమ కలప దారులపై చర్యలు తీసుకుంటారా లేదా వేచి చూడాల్సిందేనా.. ప్రజా జ్యోతి దినపత్రిక వివరణ కోరగా: సంబంధిత ఫారెస్ట్ అధికారులకు ఫోన్ ద్వారా వివరణ కోరగా కర్నూల్ జిల్లా అంతట కలప తరలిస్తున్నారు మీ ఎమ్మిగనూరు ఒక్కటే కాదు కదా అని సమాధానం తెలిపారు.

# గుంతకల్లు ఆర్డీవో A.B.V.S.B శ్రీనివాస్ ప్రజాసేవ కోసమా? లేక ఆమ్యామ్యాలు, అమాత్యుల మెప్పుకోసమా

**మే 20 ప్రజాజ్యోతి న్యూస్ రాయలసీమ ఇంచార్జ్ శ్రీనివాస్ నాయుడు :-** ఉరవకొండకు చెందిన భూ కొనుగోలుదారు పి. జయకుమార్ ఆరోపణలు - హైకోర్టులో స్టేటస్ కో ఆదేశాలు.అనంతపురం జిల్లా ఉరవకొండకు చెందిన పి. జయకుమార్ (తండ్రి: శివనారాయణ రెడ్డి) కొనుగోలు చేసిన భూమికి సంబంధించి గుంతకల్లు రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ (ఆర్డీవో) వ్యవహరించిన తీరు తీవ్ర వివాదాస్పదంగా మారింది. చట్టపరమైన హక్కులు, రెవెన్యూ రికార్డులు, రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు అన్నీ తమ పక్షాన ఉన్నప్పటికీ, భూమికి ఏమాత్రం సంబంధంలేని థర్డ్ పార్టీ ఇచ్చిన అర్జీ ఆధారంగా తమ పేరును రెవెన్యూ రికార్డుల నుండి తొలగించాలని ఆర్డర్లు ఇవ్వడం పూర్తిగా చట్ట విరుద్ధమని జయకుమార్ ఆరోపిస్తున్నారు.భూమి కొనుగోలు వివరాలు. విడపనకల్ మండలం వేల్పుమడుగు గ్రామంలోని సర్వే నంబర్ 141లో ఉన్న మొత్తం 42-21 ఎకరాల భూమిలో, 21-05 ఎకరాల భూమిని పి. జయకుమార్ 24-06-2023 తేదీన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెంబర్లు 3430/2023, 3431/2023, 3432/2023 ద్వారా కొనుగోలు చేశారు. ఈ భూమిని కాశీభట్ల గుండూరావు శర్మ ఏ కరూరు గుండూరావు శర్మ కుమారులు అయిన ఖ. సాయి ప్రసాద్, ఖ. వెంకట శేష శర్మ మరియు ఖ. భాను ప్రకాష్ రావు అనే వ్యక్తులు విక్రయించారు. అప్పటికే 29-07-2019 తేదీన డాక్యుమెంట్ నెంబర్ 2087/2019 ద్వారా వీరు కుటుంబ భాగపరిష్కారం తీసుకొని, రెవెన్యూ రికార్డుల్లో తమ పేర్లు నమోదు చేసుకున్నారు. అనంతరం చట్టబద్ధంగా తమ స్వాధీనంలో ఉన్న భూమిని పి. జయకుమార్కు విక్రయించినట్లు వెల్లడించారు. భూమి చరిత్ర - 1933 నుంచే రికార్డులు.01-01-1933 నుండి 31-12-1953 కాలానికి సంబంధించిన రెవెన్యూ రికార్డుల ప్రకారం (=.ఎ. పేజీ నెం.523) మొత్తం 42-21 ఎకరాల భూమి శ్రీ కాశీభట్ల రామకృష్ణ భట్లు పేరుతో నమోదై ఉంది.ఆయన వారసత్వ క్రమంలో కాశీభట్ల రామకృష్ణ బెట్లు కరూరు గుండూరావు శర్మ అనే గుండూరావు శర్మ గారు 29-04-1954న మొత్తం భూమిలో 21-11 ఎకరాలను రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు 360/1954, 361/1954 ద్వారా కోనంకి వెంకటరమణ, బాలకొండన్న అనే వ్యక్తులకు విక్రయించారు. మిగిలిన 21:05 ఎకరాలు వారసుల స్వాధీనంలో కొనసాగి, చివరకు జయకుమార్కు అమ్మినట్లు పెద్ద రామకృష్ణప్ప ఏ కృష్ణారావు గుండూరావు శర్మ ఏ వారసత్వ శ్రేణి కొనసాగినట్లు పేర్కొంటున్నారు. తదుపరి, వివరించారు. రెవెన్యూ అధికారులు రికార్డులు పరిశీలించి నమోదు. 2023లో విడపనకల్ మండల రెవెన్యూ అధికారులు అన్ని పత్రాలు, రికార్డులు పరిశీలించి, పి. జయకుమార్ పేరును పట్టాదార్ పాస్బుక్, అడంగల్, 1-బీ ఎక్స్ట్రాక్టులో నమోదు చేసినట్లు తెలిపారు. అంతేకాకుండా, విడపనకల్ తహసీల్దార్ శ్రీమతి ఎస్. రమాదేవి గారు 04-09-2025 తేదీన =ఎ.చీశీ.1042/2025(బూ) ద్వారా జిల్లా కలెక్టర్కు పంపిన ఎండార్స్మెంట్లో, “పి. జయకుమార్ పేరు రెవెన్యూ రికార్డుల ప్రకారం సక్రమంగా నమోదై ఉందని, రెవెన్యూ శాఖ నుండి తదుపరి చర్యలు ఏమీ ఉండవని” స్పష్టంగా పేర్కొన్నట్లు తెలిపారు. థర్డ్ పార్టీ అర్జీతో విచారణపై విమర్శలు.భూమిని కొనుగోలు చేసి, మూడు సంవత్సరాలుగా రెవెన్యూ రికార్డుల్లో పేరు నమోదై ఉండగా, ఆ భూమికి ఎలాంటి సంబంధం లేని జనార్ధనపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్ ఆర్. జనార్ధన ఇచ్చిన అర్జీని గుంతకల్లు ఆర్డీవో స్వీకరించి విదారణ జరపడం వివాదానికి దారితీసింది. ఆర్. జనార్ధన స్వయంగా వేల్పుమడుగు వీఆర్వో శ్రీమతి సునీత సమక్షంలో ఇచ్చిన స్టేట్మెంట్లో, “ఆ భూమి తనది కాదని, నివృత్తి చంద్ర శంకరయ్య అనే వ్యక్తిదని” చెప్పినట్లు పేర్కొన్నారు. అయితే ఆ నివృత్తి చంద్ర శంకరయ్య జీవించి ఉన్నాడో లేదో విచారణ చేయలేదని, అతని వారసులకు నోటీసులు ఇవ్వలేదని, వారి వద్ద టైటిల్ పత్రాలు ఉన్నాయో లేదో తెలుసుకోలేదని, కేవలం పాత అడంగల్లో పేరు ఉందనే కారణంతోనే పి. జయకుమార్ పేరు తొలగించాలనిఈ కేసులో 14-05-2026న హైకోర్టు స్టేటస్ కో ఆదేశాలు జారీ చేస్తూ రెవెన్యూ రికార్డుల నుంచి పి. జయకుమార్ పేరు తొలగించరాదని ఆయన స్వాధీన అనుభవాన్ని (గ్రాశీంంవంంఱశీఅ) డిస్టర్బ్ చేయరాదని, ఆదేశించినట్లు వెల్లడించారు.ప్రధాన ఆరోపణలు జయకుమార్ పక్షం ప్రధానంగా ఈ అంశాలను ప్రస్తావిస్తోంది భూమికి సంబంధంలేని థర్డ్ పార్టీ అర్జీపై ఆర్డర్లు ఇవ్వడం చట్ట విరుద్ధం తహసీల్దార్ 04-09-2025 ఎండారెస్మెంట్ను పూర్తిగా పక్కన పెట్టి చర్యలు తీసుకోవడం అన్యాయం విదారణ పూర్తయిన తర్వాత, నోటీసులు ఇవ్వకుండా కొత్త వ్యక్తి పేరును తీర్పులో చేర్చడం దురుద్దేశపూర్వక చర్య.సేబీఐ విచారణకు డిమాండ్ గుంతకల్లు ఆర్డీవో వ్యవహారశైలిపై తీవ్ర విమర్శలు వ్యక్తం చేస్తూ ఆయనకు జ్యుడిషియల్ పవర...

## ప్రభుత్వ ఉద్యోగిపై ‘యువనేత’ దాడి: మంత్రాలయం తాసిల్దార్ కు ఫిర్యాదు.



**మంత్రాలయం మే 20(ప్రజా జ్యోతి):** మండల తహసిల్దార్ కార్యాలయంలో ఆదోనిలో ప్రభుత్వ ఉద్యోగిపై జరిగిన దాడి కలకలం రేపుతోంది. విధి నిర్వహణలో ఉన్న వి.ఆర్.ఓ (ఎ=వా) బి.టి. సురేష్‌పై ఓ రాజకీయ నాయకుడు దౌర్జన్యానికి పాల్పడినట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అదోనికి చెందిన ‘తెలుగు యువనేత’ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తినీ కుబేర్నాథ్, వి.ఆర్.ఓ సురేష్‌పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. తాను చెప్పిన పని చేయలేదన్న కోపంతో, వి.ఆర్.ఓను ఎవరికీ తెలియని ప్రాంతానికి తీసుకువెళ్లి గంటల తరబడి బంధించినట్లు సమాచారం.ఈ క్రమంలో కుబేర్నాథ్ సదరు ఉద్యోగిని కులం పేరుతో దూషిస్తూ, చెప్పులతో దాడి చేసి, చంపేస్తామని బెదిరించినట్లు తెలుస్తోంది. అంతేకాకుండా, బీరు సీసాతో దాడి చేసే ప్రయత్నం చేశారని, కొన్ని పత్రాలపై బలవంతంగా సంతకాలు చేయించుకోవాలని చూశారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఈ ఘటనపై బోయ వాల్మీకి సమితి (దీమా) మంత్రాలయం మండల నాయకుడు చాపల నాగేష్ తీవ్రంగా స్పందించారు. బుధవారం మంత్రాలయం తాసిల్దార్ కు ఈ మేరకు వినతిపత్రం అందజేసారు.ప్రభుత్వ ఉద్యోగిని కిడ్నాప్ చేసి వేధించిన కుబేర్నాథ్‌తో పాటు అతనికి సహకరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.వి.ఆర్.ఓ సురేష్‌కు ప్రాణహాని ఉందని, వెంటనే అతనికి పోలీసు రక్షణ కల్పించాలని కోరారు.రాజకీయ నాయకుల వేధింపుల నుండి ప్రభుత్వ ఉద్యోగులను రక్షించి, విధి నిర్వహణలో వారికి భరోసా కల్పించాలని కమిటీ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో దీమా మండల నాయకులు వెంకట్రాముడు,నరసన్న, వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పరీక్షల ప్రశాంత నిర్వహణకు గుంటూరు పోలీసుల ప్రత్యేక భద్రతా చర్యలు

**గుంటూరు మే 20 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** జిల్లాలో నిర్వహించనున్న ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా గుంటూరు జిల్లా పోలీసులు విస్తృత భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తెలిపారు.మే 21న జిల్లా వ్యాప్తంగా 52 పరీక్షా కేంద్రాల్లో ఇంటర్మీడియట్ సప్లమెంటరీ పరీక్షలు జరగనున్న నేపథ్యంలో, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని పరీక్షా కేంద్రాలను గుర్తించి అక్కడ పకడ్బందీ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పరీక్షల సమయంలో ఎలాంటి మాల్ ప్రాక్టీస్, మాస్ కాపీయింగ్, అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. ప్రతి కేంద్రంలో ఉన్న పరీక్షా గదుల సంఖ్య, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థుల వివరాలను ముందుగానే సేకరించి, వాటికి అనుగుణంగా పోలీస్ అధికారులు, సిబ్బందిని నియమించి భద్రతా చర్యలు చేపట్టినట్లు తెలిపారు.విద్యార్థులు ఎలాంటి ఆందోళన లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయగలిగేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, తల్లిదండ్రులు కూడా సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## ఆ ఇళ్లను మరొకసారి జనగణన సర్వే చేయండి

- తహసీల్దార్ సంజీవ రెడ్డి



**దువ్వూరు, మే 20( ప్రజా జ్యోతి)** సెన్సెస్ -2027 నకు సంబంధించి ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లకు తహసిల్దారు సంజీవరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం సమావేశం నిర్వహించారు.ఇండ్ల గణనా మరియు ఇండ్ల జాబితా తయారీ యందు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు.ఇండ్ల జాబితా తయారీలో తాళం వేయబడిన ఇళ్లను మరియు ఖాళీగా వదిలివేయబడిన ఇళ్లను మరొకసారి సర్వే చేయాలనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుబ్బారెడ్డి గారు, డిప్యూటీ ఎంపీడీవో హరికృష్ణ,ఆర్ఐ జాన్సన్,మండల సర్వేయర్ మదన్మోహన్,ఏఎస్ఓ గురు వీర కుమార్,ఏపీఓ లక్ష్మీనారాయణమరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చింతూరు లో మెడికల్ షాపుల సంపూర్ణ బంద్.



**చింతూరు మే 20 ప్రజాజ్యోతి** ఆన్‌లైన్‌లో మందుల అమ్మకాలను నిలిపివేయాలని, కార్పొరేట్ సంస్థల అధిక డిస్కౌంట్లను అరికట్టాలని, నకిలీ మందుల విక్రయాలను నియం త్రించాలని అఖిల భారత కెమిస్టులు కోరారు. ఈ కార్య క్రమం లో అహ్మద్ అలీ ,హాసన్ అలీ, నాని, వెంకట రమణ, వెంకన్న, , సాయి ,మనోహర్, సుబ్ర మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ అభిమానులుఎన్టీఆర్ 43వ జన్మదిన సందర్భంగా ఘనంగా జన్మదిన వేడుకలు





**మెలియాపుట్టి (ప్రతినిది) ప్రజా జ్యోతి మే 20** ఈరోజు మెలియాపుట్టి మండల కేంద్రంలో మెలియాపుట్టి ఎన్టీఆర్ అభిమానులుఎన్టీఆర్ 43వ జన్మదిన సందర్భంగా ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించడం, అలాగే కేక్ కటింగ్ చేయడం అలాగే టపాసులు, కాల్చడం జరిగింది ముఖ్యంగా పెద్ద ఎత్తున మెలియపుట్టి గ్రామ ఎన్టీఆర్ అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమాన్ని అద్భుతంగా మునుపెన్నడూ లేనివిధంగా ఎన్టీఆర్...ఎన్టీఆర్... అనే నినాదాలతో మాత మోగించారు ఈ కార్యక్రమంలో ముఖ్యంగా నల్లి సురేష్, కుమార్ ,పరపటి వినోద్ కుమార్ రెడ్డి, గరుకు శివ , నక్కల శివ, కింతల లోకేష్, బసవ సంతోష్, నక్కల సాయి, దుక్క ధనుంజయ, చుక్క కృష్ణారెడ్డి ,కాల శ్రీను ,సాయి ప్రధానో ,ప్రభాస్. సోమేశ్ మురళి ,భార్గవ్ రెడ్డి, రమేష్ ,సంతోష్, శంకర తదితరులు పాల్గొని ఘనంగా ఈ కార్యక్రమం ఎన్టీఆర్ నినాదాలతో జయప్రదం చేశారు...

# ఉన్నత సేవలకు ఉత్తమ గుర్తింపు: వరహాలరాజు, సువర్ణరాజు

నిస్వార్థ సేవ, నిబద్ధత, నిజాయితీ, అన్ని విధాల అతీత సేవ

పోడూరు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు బదిలీపై ఘన సన్మానం

పలువురు గ్రామ పెద్దలు, ఖాతాదారుల ప్రశంసలు

: బీమా పై ప్రత్యేక శ్రద్ధ రూ. 40 లక్షల బీమా సొమ్ము అందుచేత

ప్రభుత్వ పథకాలపై విస్తృత అవగాహన.. వర్తిం 30 చర్యలు రెండేళ్ల ఉద్యోగ సేవల అనంతరం బదిలీ తీరని లోటు



**పోడూరు, ( ప్రజాజ్యోతి ), - మే -20** : నిబద్ధత, అంకిత భావం, సహనం, మంచితనం వంటి సుగుణాలతో ఉద్యోగ పరమైన సేవలందించేవారు అరుదు అని, ఉన్నత సేవలకు ఉత్తమ గుర్తింపు దక్కుతుందని, ఉత్తమ సేవలతోనే కీర్తి ప్రతిష్టలు వస్తాయని సీనియర్ నాయకులు, పోడూరు నీటి సంఘం మాజీ అధ్యక్షులు రుద్రరాజు వరహాలరాజు, పోడూరు మాజీ సర్పంచ్ చెట్టిబత్తుల సువర్ణ రాజు అన్నారు. పోడూరు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు బదిలీపై వెళ్ళనున్నారు. ఈ క్రమంలో బుధవారం పోడూరు ఇండియన్ బ్యాంకులో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ దుర్గారావుకు సాలువాలు, జ్ఞాపకాలు, పండ్లు స్వీట్స్ అందజేసి బ్యాంక్ స్టాఫ్ నాయకులు ఖాతాదారులు సిబ్బంది తదితరులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రుద్రరాజు వరహాలరాజు, చెట్టి బత్తుల సువర్ణరాజు అసిస్టెంట్ బ్యాంక్ మేనేజర్లు స్వామి సత్యనారాయణ, కార్తికేయ, క్లర్స్ ప్రమోద్ కుమార్, సతీష్ కుమార్,అంజిబాబు, రవీంద్రనాథ్ ఠాగూర్, రవి, లక్ష్మీనారాయణ, మీసాల వెంకట పుల్లారావు, నాగలక్ష్మి, విజయలక్ష్మి తదితరులు మాట్లాడుతూ పోడూరు ప్రాంత ప్రజలకు విశేష సేవలు అందించిన ఇండియన్ బ్యాంక్ పోడూరు శాఖ మేనేజర్ దుర్గారావు గారు రొటేషనల్ బదిలీలలో భాగంగా తమిళనాడులోని మధురైకు బదిలీ అయ్యారు. గత రెండు సంవత్సరాలుగా పోడూరు శాఖలో సేవలందించిన ఆయన తన వినయపూర్వక వ్యవహార శైలి, కస్టమర్ల పట్ల ఆత్మీయతతో మంచి గుర్తింపు పొందారు.శాఖలో నగదు కొరత లేకుండా ఏటీఎంను ఎప్పటికప్పుడు నగదుతో నింపుతూ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. బ్యాంకు సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో గ్రామాలలో, చర్చిలలో, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బందికి, అంగన్వాడీ సిబ్బందికి అవగాహన శిబిరాలు నిర్వహించారు.కేంద్ర ప్రభుత్వ భీమా పథకాలైన ప్రధాన్ మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, ప్రధాన్ మంత్రి సురక్షా బీమా యోజన పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి అనేక మందిని చేర్పించారు. ఈ రెండు సంవత్సరాల కాలంలో ప్రమాదవశాత్తు లేదా అనారోగ్య కారణాలతో మరణించిన లబ్ధిదారుల కుటుంబాలకు సుమారు రూ.40 లక్షల వరకు భీమా క్లెయిమ్ మొత్తాలు అందేలా కృషి చేశారు.గ్రామీణ ప్రజలకు ఆర్థిక సాక్షరత, పొదుపు, సైబర్ మోసాలపై కూడా అవగాహన కల్పిస్తూ సామాజిక బాధ్యతతో పనిచేసిన ఆయన బదిలీ పట్ల స్థానిక ప్రజలు, ఖాతాదారులు భావోద్వేగానికి గురయ్యారు. మధురైలో కూడా ఇదే విధంగా ఉత్తమ సేవలు అందించాలని పలువురు ఆకాంక్షించారు.ఆయన సన్మాన కార్యక్రమం అసిస్టెంట్ బ్యాంక్ మేనేజర్లు స్వామి సత్యనారాయణ, కార్తికేయ, క్లర్స్ ప్రమోద్ కుమార్, సతీష్ కుమార్,అంజిబాబు, రవీంద్రనాథ్ ఠాగూర్, రవి, లక్ష్మీనారాయణ, మీసాల వెంకట పుల్లారావు, నాగలక్ష్మి, విజయలక్ష్మి, గ్రామ ప్రముఖులు ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

ఫేస్ యాప్ విధానం రద్దు చేసి, రెండు పూటల పని విధానాన్ని నిలిపివేయాలి

సీఐటీయూ నాయకుడు కె.శరత్ డిమాండ్




**బాపట్ల మే 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మండలం మూలపాలెం గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పథకం కూలీల సమస్యలపై సచివాలయ సిబ్బందికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ బాపట్ల పట్టణ నాయకుడు కె.శరత్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోవడంతో వ్యవసాయ కూలీలు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో పలు మార్పులు చేస్తూ, రెండు పూటల ఫేస్ యాప్ ఫోటో విధానాన్ని అమలు చేయడం వల్ల కూలీలు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పలు చోట్ల పని పూర్తి చేసినప్పటికీ, సాంకేతిక సమస్యల కారణంగా ఫోటోలు సకాలంలో అప్లోడ్ కాకపోవడంతో కూలీలకు వేతనాలు ఆలస్యమవుతున్నాయని తెలిపారు. అందువల్ల వెంటనే ఫేస్ యాప్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఉపాధి హామీ పథకానికి కేంద్ర ప్రభుత్వం తగిన నిధులు కేటాయించాలని, రాష్ట్రానికి పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని సమ్మర్ అలవెన్స్ కొనసాగించడంతో పాటు, కూలీలకు మంచినీరు, మజ్జిగ వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు.ప్రతి 30 రోజుల పని పూర్తి చేసిన కుటుంబాలకు పనిముట్లు అందించడంతో పాటు, ప్రతి గ్రూపుకు టెంట్ మరియు మెడికల్ కిట్ ఇవ్వాలని కోరారు. పని సమయంలో ప్రమాదవశాత్తు మరణించిన కూలీల కుటుంబాలకు రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, ప్రతి కుటుంబానికి 200 రోజుల పని కల్పించి రోజుకు రూ.700 వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.పథకంలో అవినీతిని అరికట్టి, పని కోరిన ప్రతి కుటుంబానికి ఉపాధి కల్పించాలని, పని ఇవ్వలేని పరిస్థితిలో నిరుద్యోగ భృతి చెల్లించాలని అన్నారు. అలాగే పాత బకాయిలు, పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ కూలీలు, గ్రామస్థులు మరియు కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించా లని సచివాలయాలలో కార్మిక సంఘం వినతి



**గుంతకల్లు మే 20 (ప్రజా జ్యోతి):** వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోవడం యాంత్రీకరణ పెరగడంతో గ్రామీణ పేదలకు పనులు తగ్గిపోతున్నాయని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బి. శ్రీనివాసులు పేర్కొన్నారు. బుధవారం ఆంధ్రప్రదేశ్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఉపాధి హామీ పనుల్లో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించాల ని గుంతకల్లు మండలం కసాపురం, దోసలోడికి గ్రామ సచివాలయాలలో వినతిపత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ సంధర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బి. శ్రీనివాసులు మాట్లాడుతూ వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోవడం, యాంత్రికరణ పెరగడంతో గ్రామీణ పేదలకు పనులు తగ్గిపోయి, తమ ఆదాయం కంటే ఖర్చులు పెరిగి, అప్పులు పాలౌవుతున్నారు విధి లేని స్థితిలో పేదల పొట్ట చేత పట్టుకొని వలసలు పోతున్నారు. కావున ఉపాధి హామీకి మన రాష్ట్రాని కి 10వేల కోట్లు కేంద్రం నిధులు కేటాయించాలి. సమ్మర్ అలవెన్స్ కొనసాగించాలి. మంచి నీళ్ళు మజ్జిగ సౌకర్యం కల్పించాలి. 30 రోజులుపని చేసిన ప్రతి కుటుంబానికి పనిముట్లు ప్రతిగ్రూప్ కు టెంట్ మెడికల్ కిట్ ఇవ్వాలి. ఉపాధి వేతనదారులు ప్రమా దంలో మరణిస్తేరూ. 10 లక్ష లు ఎక్స్ గ్రేషియా ఇవ్వాలి. ఫేస్ యాప్ రద్దు చేయాలి. రెండు పూటల పనిపద్ధతి రద్దు చేయాలి. కుటుంబానికి 200 రోజులు పని రోజుకి రూ.700 లు వేతనం ఇవ్వాలి. అవినీతిని అరికట్టాలి.పని ఇవ్వాలని దరఖాస్తు చేసుకు న్నవారికి పని కల్పించకపోతే నిరుద్యోగ భృతి ఇవ్వాలి. పాత బకాయిలు పెండింగ్ వేతనాలు ఇప్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మారుతి ప్రసాద్, కసాపురం రమేష్, సురేంద్ర, నాగరాజు నాయక్, హర్ష, శివకుమార్ మరియు గ్రామీణ ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## బాపురం పంప్ హౌస్‌లో విషాదం..

ఆర్ బ్ల్యూ ఎస్ కార్మికుడు సూరి మృతి

సూరి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి



**హాలహర్వి మండలం. ప్రజాజ్యోతి న్యూస్ మే,20:-** హాలహర్వి మండలం అర్ధగేరి గ్రామానికి చెందిన హనుమంతప్ప , సావిత్రమ్మ దంపతుల కుమారుడు సూరి (26) బాపురం పంప్ హౌస్‌లో కాంట్రాక్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. బుధవారం పంప్ హౌస్ సంపు లోని ఫుట్ బాల్ శుభ్రం చేసే పనిలో ఉండగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయాడు.స్థానికులు అతన్ని బయటకు తీసే ప్రయత్నం చేసినా అప్పటికే మృతి చెందినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టు మార్టం నిమిత్తం ఆలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు తీవ్ర విచారణ వ్యక్తం చేశారు అర్ధగేరి గ్రామానికి చెందిన సూరి గత కొన్ని సంవత్సరాలుగా ఆర్ బ్ల్యూ ఎస్ లో పనిచేస్తున్నారని, తక్కువ వేతనాలతో, నెలల తరబడి జీతాలు రాకపోయినా కుటుంబల పోషణ కోసం విధులు నిర్వహిస్తున్న కార్మికులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా జూనియర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు వేడుకలు

తారక్ సేవా సమితి మధు ఉమోహన్ ఆధ్వర్యంలో

ఉపాధి శ్రామికులకు స్నాక్స్ మజ్జిగ పంపిణీ




**పోడూరు (ప్రజాజ్యోతి),-మే -20 :** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పోడూరు మండలం జిన్నూరులో జూనియర్ ఎన్టీఆర్. పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా. జూనియర్ ఎన్టీఆర్ జన్మదినోత్సవం పురస్కరించుకుని రాష్ట్ర జలవనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఆదేశాల మేరకు ఉపాధి హామీ శ్రామికులకు స్నాక్స్ మరియు మజ్జిగ పంపిణీ కార్యక్రమం ఎన్టీఆర్ అభిమానుల మరియు తారక్ సేవా సమితి మధు ఉమోహన్ ఆధ్వర్యంలో ఉపాధి శ్రామికులకు అందజేశారు. కార్యక్రమంలో జక్కం శెట్టి మధు జూనియర్ ఎన్టీఆర్ ఫాన్స్ మోహన్, మాజీ ఉప సర్పంచి గుబ్బల శ్రీరామ్, టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు చొప్పల శ్రీనివాస్, జిన్నూరు మాజీ ఉపసర్పంచి యలకుల శ్రీనివాస్, నాయకులు ఈపీ సురేష్, ఆచంట సాయిరాం, మల్లుల చరణ్, దొమ్మేటి రాము తదితరులు పాల్గొన్నారు.

# పాతపట్నంలోఘనంగా ఎన్టీఆర్ జన్మదినవేడుకలు




**వీరఅభిమాని బి. సీతారాం.**

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండల కేంద్రంలో బుధవారం ప్రముఖ సినీ నటుడు జూనియర్ ఎన్ టి రామారావు జన్మదిన వేడు కలను అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భం గా అభిమానులు పలు సేవా కార్యక్రమాలు చేపట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం స్థానిక అనాథ ఆశ్రమానికి బియ్యం ప్యాకెట్లు, కూరగా యలు ేజేశారు. అక్కడి చిన్నారులతో కలిసి కేక్ కట్ చేసి జన్మదిన వేడు కలను ఆనందంగా జరిపారు.తదుపరి పాతపట్నంలోని ఉమా మహల్ వద్ద మరోసారి కేక్ కట్ చేసి అభిమానులకు పంపిణీ చేశారు. అనంతరం ఆంధ్రావాలా సినిమా ప్రదర్శన సంద ర్భంగా అభిమానులు పాటలకు డ్యాన్స్ చేస్తూ సందడి చేశారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో అభిమానులు పాల్గొని తమ అభిమాన హీరోకు శుభాకాంక్షలు తెలిపారు.




# మేమెంతో మాకంత"

**జనాభా నిష్పత్తికి అనుగుణంగా బీసీలకు న్యాయం చేయాలి**

**కె.జీవానందం, రాష్ట్ర కన్వీనర్, ఏపీ బీసీ మేధావుల ఫోరం**

**రాయచోటి మే 20 ప్రజా జ్యోతి** మేమంతో మాకంత రాజ్యాధికారంలో బీసీ వర్గాలకు జనాభా నిష్పత్తి ప్రకారం సీట్లు కేటాయించాలని ఆంధ్రప్రదేశ్ మేధావుల బీసీ ఫోరం కన్వీనర్ కే జీవానందం డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కులగణన నివేదిక ప్రకారం రాష్ట్ర జనా భాలో వెనుకబడిన వర్గాలు 50.59% అని తేలింది. అంటే 2.68 కోట్ల మంది బీసీలు ఈ రాష్ట్రంలో ఉన్నారు. శ్రీకాకుళం జిల్లాలో అయితే బీసీ జనాభా 80.83% ఉంది. ఇది కేవలం గణాంకం కాదు. రాష్ట్ర సమాజ నిర్మాణంలో బీసీల వాటా ఎంతో స్పష్టంగా చెప్పే అద్దం.

కానీ ఈ నిజం బయటపడినా, బీసీలకు రాజకీయ, ఆర్థిక, విద్య, ఉద్యోగ రంగాల్లో దక్కుతున్న వాటా మాత్రం జనాభా నిష్పత్తికి చాలా దూరంగా ఉంది. ఇది సామాజిక న్యాయానికి విరుద్ధం. ఇది రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. అందుకే ఏపీ బీసీ మేధావుల ఫోరం తరపున ప్రభుత్వాన్ని "మేమెంతో మాకంత" అనే స్పష్టమైన నినాదంతో డిమాండ్ చేస్తున్నాం.

**మా ప్రధాన డిమాండ్లు ఇవే:**

**1. రాజకీయ ప్రాతినిధ్యం:**

స్థానిక సంస్థల నుండి అసెంబ్లీ, పార్లమెంటు వరకు బీసీలకు జనాభా నిష్పత్తి ప్రకారం 50% స్థానాలు కేటాయించాలి. నామినేటెడ్ పదవుల్లో కూడా 50% రిజర్వేషన్ అమలు చేయాలి.

**2. విద్యా ఉద్యోగాల్లో కోటా:**

బీసీల్లో 138 కులాలు ఉన్నాయి. వీటిలో ఎా, దీ, జ, ఐ, జు గ్రూపులుగా విభజించి జనాభా ప్రాతిపదికన సబ్-కోటా అమలు చేయాలి. ఉద్యోగ నోటిఫికేషన్లలో బీసీ కోటా 29% నుండి 50% కు పెంచాలి.

**3. బడ్జెట్ కేటాయింపులు:**

రాష్ట్ర బడ్జెట్‌లో బీసీల జనాభా నిష్పత్తికి అనుగుణంగా 50% నిధులు కేటాయించాలి. బీసీ కార్పొరేషన్‌కు వేల కోట్ల బడ్జెట్ ఇచ్చి స్వయం ఉపాధి పథకాలు విస్తరించాలి.

**4. సామాజిక న్యాయ కమిషన్:**

కులగణన డేటా ఆధారంగా బీసీల అభివృద్ధికి ప్రత్యేక సామాజిక న్యాయ కమిషన్ ఏర్పాటు చేసి, ప్రతి ఏటా అమలు నివేదిక ఇవ్వాలి.

రాష్ట్ర జనాభాలో సగం ఉన్న బీసీలను ఇంకా అల్పసంఖ్యాకుల్లా చూడడం అన్యాయం. శ్రీకాకుళం, కర్నూలు, విశాఖ జిల్లాల్లో బీసీలే అత్యధికంగా ఉన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధి అంటే బీసీల అభివృద్ధే.ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలతో సంక్షేమం చెబుతోంది. అది మంచిదే. కానీ సంక్షేమం తాత్కాలికం. సామాజిక న్యాయం శాశ్వతం. బీసీలకు రావాల్సిన వాటాను హక్కుగా ఇవ్వడమే నిజమైన సంక్షేమం. ఇప్పుడు కులగణన నివేదిక చేతిలో ఉంది.ఇప్పటికీ చట్టసభల గేటు తొక్కని కులాలు న్నాయి.కాన్షీరామ్ మహాశయుని మాటల్లో ఎస్సీ ఎస్టీ బీసీ లకు రాజ్యాధికారం అందినప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లినట్లు. ఇంకా జాప్యం చేయకుండా బీసీలకు జనాభా నిష్పత్తికి అనుగుణంగా అవకాశాలు కల్పించాలి. లేకపోతే బీసీ సమాజం ఊరుకునేది లేదు."మేమెంతో మాకంత" - ఇది అధికారం కోసం కాదు. సమానత్వం కోసం. న్యాయం కోసం. సామాజిక సమతుల్యత కోసం.



# హెల్మెట్ ధరించండి ప్రాణాలను కాపాడుకోండి

**ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారికి చలానాలు**

**జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాలతో ప్రత్యేక తనిఖీలు**

**బాపట్ల మే 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణంలో రోడ్డు ప్రమాదాల నివారణతో పాటు ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించే లక్ష్యంతో బుధవారం ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు డీఎస్పీ సిహెచ్ చంద్రమౌళి ఆధ్వర్యంలో, సిఐ రాంబాబు పాల్గొనగా పట్టణంలోని ప్రధాన కూడళ్లలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు.హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడుపుతున్న వారికి చలానాలు విధిస్తూ ట్రాఫిక్ నిబంధనల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా డీఎస్పీ చంద్రమౌళి మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. హెల్మెట్ చలానాల భయం కోసం కాకుండా ప్రాణ రక్షణ కోసం ఉపయోగపడుతుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల్లో తలకు గాయాల వల్లే ఎక్కువగా ప్రాణనష్టం జరుగుతోందని, హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాద తీవ్రతను తగ్గించవచ్చున్నారు.అలాగే ట్రిపుల్ రైడింగ్, అతివేగం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వంటి ప్రమాదకర చర్యలకు దూరంగా ఉండాలని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

పోలీసులు వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలు పాటించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని కోరారు. ప్రజల ప్రాణ భద్రతే పోలీసుల ముఖ్య లక్ష్యమని, భవిష్యత్తులో కూడా ఇటువంటి ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై విజయకుమార్, ఎస్సై నస్రిన్, ట్రాఫిక్ పోలీసులు, సిబ్బంది పాల్గొన్నారు.



## రైతు పండుగ కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేసిన జిల్లా కలెక్టర్

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మే 20 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర వాతావరణ శాఖ సూచనల మేరకు వాతావరణంలో చోటుచేసు కుంటున్న ప్రతికూల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈ నెల 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు కడపలో నిర్వహించాల్సిన "రైతు పండుగ" కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి గారు తెలిపారు. ఈ మూడు రోజుల పాటు జిల్లాలో తీవ్రమైన ఎండలు, అధిక ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, రైతులు మరియు ప్రజల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. తదుపరి "రైతు పండుగ" కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన కొత్త తేదీలను త్వరలో ప్రకటిస్తామని జిల్లా కలెక్టర్ గారు తెలిపారు.



## కుండల సాయి కుమార్ యాదవ్ సమక్షంలో బీజేపీలో చేరిన ధార జగన్నాధపురం గ్రామస్తులు



**కాకినాడ జిల్లా మే 20(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గం,రౌతులపూడి మండలం ధార జగన్నాధపురంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి,వీబీ జీ రామ్ జీ కన్వీనర్,ప్రత్తిపాడు బీజేపీ ఇంచార్జి కుండల సాయి కుమార్ యాదవ్ సమక్షంలో గ్రామానికి చెందిన అల్లు నాగ సింహాద్రి ఆధ్వర్యంలో సుమారు 80 మంది యాదవ సామాజిక వర్గానికి చెందిన యువకులు,మహిళలు, గ్రామస్తులు బీజేపీలో చేరి కమలం కండువాలు కప్పుకున్నారు.ఈ సందర్భంగా కుండల సాయి కుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంపై దేశ ప్రజల్లో రోజురోజుకూ విశ్వాసం పెరుగుతోందని అన్నారు.మోడీ అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి ఇంటికి చేరుతున్నాయని, పేదలు, రైతులు, మహిళలు, యువత కోసం కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నిర్ణయాలు ప్రజలను బీజేపీ వైపు ఆకర్షిస్తున్నాయని పేర్కొన్నారు.ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధికి కొత్త ఊపు వచ్చిందని అన్నారు.గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి,మౌలిక వసతులు,ఉపాధి అవకాశాల కల్పనలో ప్రభుత్వం ముందంజలో సాగుతోందని చెప్పారు.ప్రత్తిపాడు నియోజకవర్గంలో బీజేపీని మరింత బలోపేతం చేయడానికి యువత పెద్ద ఎత్తున ముందుకు వస్తోందని,రాబోయే రోజుల్లో ఇంకా భారీ స్థాయిలో చేరికలు ఉంటాయని కుండల సాయి కుమార్ యాదవ్ తెలిపారు.రాష్ట్రంలో పివిఎన్ మాధవ్,జిల్లాలో బిక్కిన విశ్వేశ్వరరావు నాయకత్వంలో పార్టీ కొత్త పుంతలు తొక్కుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పూర్వపు నియోజకవర్గ కన్వీనర్ ఘంటా బాలు దొర,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మారే నాగరాజు,యువ నాయకులు కుండల హేమంత్ యాదవ్,అధిక సంఖ్యలో గ్రామ ప్రజలు,మహిళలు పాల్గొన్నారు.

## మెడికల్ షాపు బంద్ నిరసన తెలిపినయజమానులు.



**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.**పాతపట్నం మండల కేంద్రంలో బుధవారం దేశవ్యాప్త మెడికల్ షాప్ బంద్‌లో భాగంగా మెడికల్ షాప్ యజమానులు తమ దుకాణాలను మూసివేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నల్ల రిబ్బన్లు ధరించి తమ ఆందోళనను వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా చేపట్టిన బంద్‌కు మద్దతుగా తాము కూడా పాల్గొంటున్నామని వారు పేర్కొన్నారు. మెడికల్ రంగానికి సంబంధించిన పలు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. బంద్ కారణంగా పలు మెడికల్ షాపులు మూతపడటంతో ప్రజలకు కొంత అసౌకర్యం కలిగింది. అయితే ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రైవేట్ ఆసుపత్రుల పరిధిలో ఉన్న మెడికల్ దుకాణాలు తెరిచి ఉండటంతో అత్యవసర సేవలకు ఎటువంటి అంతరాయం కలగలేదని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు మెడికల్ షాపు నిర్వాహకులు పాల్గొన్నారు.

## మండలంలో పలు ఘాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్

**తాళ్లపూడి , మే 20,ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలంలోని తాళ్లపూడి గ్రామ ఘాట్‌తో పాటు వేగేశ్వరపురం గ్రామంలోని ఘాట్లను జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, ఇతర సమన్వయ శాఖల అధికారులతో కలిసి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్ గోదావరి నది పరివాహక ప్రాంతంలో ఉన్న ఘాట్ల వద్ద భద్రతా ఏర్పాట్లు, పరిశుభ్రత, ప్రజలకు అందుబాటులో ఉన్న సౌకర్యాలను సమీక్షించారు.ఘాట్ల వద్ద అవసరమైన మౌలిక వసతులు, రక్షణ చర్యలు, హెచ్చరిక బోర్డులు తదితర అంశాలపై అధికారులకు ఆయన సూచనలు చేశారు. ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ పరిశీలనలో జేసీ వెంట కొవ్వూరు ఆర్డీవో కె. ఆనందరావు, తహసిల్దార్ లక్ష్మి లావణ్య మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు





# ఒక్కసారి మోసం చేస్తే జీవితాంతం క్షమించకూడదా?

తెలిసో తెలియకో ఏదో ఒకసారి చీటింగ్ చేస్తే తప్పేం కాదంటోంది హీరోయిన్ రకుల్ ప్రీత్ సింగ్. అలా అని మోసం చేయడాన్ని తాను సమర్థించడం లేదని చెప్తోంది. రకుల్ కథానాయికగా నటించిన తాజా చిత్రం 'పతీ పత్నీ ఔర్ వో దో'. ఇటీవల రిలీజైన ఈ హిందీ సినిమా ఇప్పటివరకు రూ.30 కోట్లకు పైగా రాబట్టింది. పాజిటివ్ టాక్‌తో థియేటర్లలో విజయవంతంగా ఆడుతోంది. ఈ మూవీ ప్రమోషన్స్‌లో భాగంగా హీరో ఆయుష్మాన్ ఖురానా, హీరోయిన్లు సారా అలీ ఖాన్, రకుల్ ప్రీత్ ఓ ఇంటర్వ్యూకు హాజరయ్యారు. రిలేషన్‌షిప్‌లో ఉన్నప్పుడు పార్ట్‌నర్ మోసం చేస్తే ఒప్పుకుంటారా? అన్న ప్రశ్నకు ముగ్గురూ విభిన్నంగా స్పందించారు. మొదటగా సారా అలీ ఖాన్.. మోసం చేయడం సరికాదు, కానీ మోసం జరిగితే మాత్రం కచ్చితంగా సారీ చెప్పాలి అంది. దానికి రకుల్ కూడా అవునని వంత పాడింది. అయితే ఆయుష్మాన్ ఖురానా మాత్రం పెళ్లయ్యాక ప్రత్యేక షరతులుంటాయి. ఒకవేళ ఏదైనా పొరపాటు జరిగి, దానికి బాధపడుతూ నిజాయితీగా సారీ చెప్పినప్పుడు క్షమించేయడమే ఉత్తమం. మనిషన్నాక చిన్నపాటి పొరపాట్లు చేస్తూనే ఉంటాడు. వాటిని పెద్దగా చూడకూడదు. అయితే పొరపాట్లు చేయడమే పనిగా పెట్టుకోవడం మాత్రం సరికాదు అన్నాడు. అలాగైతే ఒకసారి చీట్ చేస్తే క్షమించేయొచ్చా? అని సారా అడగ్గా కుదరదని రకుల్ బదులిచ్చింది. కానీ, అంతలోనే మళ్లీ మాట మార్చేసింది. 'ఎవరైనా అనుకోకుండా పొరపాటు చేస్తే మాత్రం క్షమించేయొచ్చు. ఎందుకంటే జీవితం చాలా పెద్దది. ఒక్క పొరపాటు చేసినందుకు జీవితాంతం అవతలి వ్యక్తిని క్షమించకుండా ఉండటం కరెక్ట్ కాదు. అలా అని ఇది నా జీవితానికి, నా భర్తకు వర్తించదు' అని రకుల్ పేర్కొంది.

# బర్త్‌డే రోజు తారక్ స్పెషల్ పోస్ట్.. వాటిని పరిచయం చేస్తూ..



యంగ్ టైగర్ జూనియర్ ఎన్టీఆర్ ఇంట్లో కొత్త అతిథులు వచ్చి చేరాయి. రెండు అందమైన రామచిలుకలు తారక్‌తో కలిసి ఆడుకుంటున్నాయి. అందుకు సంబంధించిన ఫోటోలను ఎన్టీఆర్ తన బర్త్‌డే (మే 20) సందర్భంగా సోషల్ మీడియాలో షేర్ చేశాడు. వాటికి అసాహి, యూహి అని పేర్లు పెట్టినట్లు తెలిపాడు. ఇవి జపనీస్ పేర్లు. అసాహి అంటే సూర్యోదయం, యూహి అంటే సూర్యాస్తమయం అని అర్థం. జపాన్ దేశంపై తనకున్న ప్రేమతోనే పెంపుడు పక్షులకు జపనీస్ పేర్లు పెట్టినట్లు వెల్లడించాడు. ఈ పోస్ట్ ప్రస్తుతం వైరల్‌గా మారింది.

**తారక్ కెరీర్ మొదలైందిలా..**

దివంగత నటుడు ఎన్టీరామారావు నట వారసత్వాన్ని పుణికి పుచ్చుకున్నాడు జూనియర్ ఎన్టీఆర్. తాత ఎన్టీఆర్ నటించిన బ్రహ్మర్షి విశ్వామిత్రలో బాలనటుడిగా తొలిసారి తెరపై కనిపించాడు. నిన్ను చూడాలని చిత్రంతో హీరోగా మారాడు. స్టూడెంట్ నెం.1, ఆది, అల్లరి రాముడు, సింహాద్రి, ఆంధ్రావాలా, యమదొంగ, అదుర్స్, నాన్నకు ప్రేమతో, జనతా గ్యారేజ్, ఆర్ఆర్ఆర్.. ఇలా అనేక హిట్ చిత్రాల్లో నటించాడు.

**సినిమా**

చివరగా తెలుగులో దేవర: పార్ట్ 1తో హిట్ అందుకున్నాడు. హృతిక్ రోషన్ వార్ 2 మూవీతో బాలీవుడ్‌లో ఎంట్రీ ఇచ్చాడు. కానీ, ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బొక్కబోర్లా పడింది. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో డ్రాగన్ సినిమా చేస్తున్నాడు. ఈ మూవీ వచ్చే ఏడాది జూన్‌లో విడుదల కానుంది. అలాగే తారక్ చేతిలో దేవర 2 కూడా ఉంది.



# ఆకట్టుకునేలా 'రమణి కళ్యాణం' ట్రైలర్

ఈ మధ్యకాలంలో ప్రేక్షకులు భారీ యాక్షన్, హంగామా కంటే మనసుకు దగ్గరయ్యే కథలకే ఎక్కువగా కనెక్ట్ అవుతున్నారు. ముఖ్యంగా ఫ్యామిలీతో కలిసి చూసేలా ఉండే క్లీన్ ఎమోషనల్ ఎంటర్‌టైనర్స్ కోసం ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు. అలాంటి ఓ మూవీ 'రమణీ కళ్యాణం'. ఇప్పటికే టీజర్, టైటిల్ సాంగ్‌తో ఆకట్టుకోగా ఇప్పుడు ట్రైలర్ రిలీజ్ చేశారు. కోల్పోయిన ప్రతి వారి దగ్గర ఒక కథ ఉంటుంది అనే డైలాగ్‌తో ట్రైలర్ మొదలైంది. సంజన ఆర్జే ఒ సింగర్. తనకి చుపులేదు. మరోవైపు నడవలేని స్థితిలో ఉంటాడు రాజ్. ఈ రెండు పాత్రల మధ్య ప్రేమ ఎలా పుట్టింది? చివరకు ఏమైందనేదే కాన్సెప్ట్. విజయ్ ఆదిరెడ్డి దర్శకత్వం వహించారు. సూర్య వశిష్ట, దీప్షిక చంద్రన్ హీరోహీరోయిన్లుగా నటించారు. 'కోర్ట్' ఫేం రామ్ జగదీష్ డైలాగ్స్ రాశారు. మే 22న అంటే ఈ శుక్రవారమే సినిమా థియేటర్లలోకి రానుంది.


# ఫ్లాప్ ఇచ్చిన డైరెక్టర్‌తో చై మూవీ!



ఆనందం, రన్, సండైకోళి (పందెం కోడి), పయ్యా (ఆవారా), అంజాన్ (సికిందర్) వంటి పలు విజయవంతమైన చిత్రాలను తెరకెక్కించిన దర్శకుడు లింగుస్వామి. నిర్మాతగానూ పలు సక్సెస్ ఫుల్ చిత్రాలను నిర్మించిన ఈయన ఇటీవల మంచి హిట్ కోసం ప్రయత్నిస్తున్నారనే చెప్పాలి. సండైకోళి చిత్రంతో విశాల్‌కు సూపర్ హిట్ చిత్రాన్ని ఇచ్చిన లింగుస్వామి ఇటీవల దానికి సీక్వెల్‌గా పందెం కోడి 2 చిత్రాన్ని చేశారు. అది అంచనాలను అందుకోలేకపోయింది.

**చిన్న గ్యాప్ తర్వాత..**

ఆ తర్వాత టాలీవుడ్ హీరో రామ్‌పోతినేని కథానాయకుడిగా ది వారియర్ చిత్రాన్ని చేశారు. కానీ ఈ మూవీ కూడా ఆశించిన విజయాన్ని అందుకోలేదు. దీంతో చిన్న గ్యాప్ తీసుకున్న ఈయన సంగీత దర్శకుడు విద్యాసాగర్ వారసుడిని హీరోగా పరిచయం చేయడానికి సిద్ధం అయ్యారు. అయితే ఆ చిత్రం ఏమైందో గానీ తాజాగా నాగచైతన్యతో మూవీ చేయబోతున్నట్లు సమాచారం. ఇది మంచి యాక్షన్‌తో కూడిన ఫ్యామిలీ ఎంటర్‌టెయినర్‌గా ఉంటుందని సమాచారం. ఈ మధ్య తండేల్ చిత్రంతో మంచి సక్సెస్ అందుకున్న నాగ చెతన్య ప్రస్తుతం వృషకర్మ అనే భారీ చిత్రంలో నటిస్తున్నారు. ఈ చిత్రం తర్వాత లింగుస్వామి దర్శకత్వంలో నటించే అవకాశం ఉంది. అయితే ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలతో కూడిన అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. తమిళంలో వెంకట్ ప్రభు డైరెక్షన్‌లో కస్టడీ సినిమా చేసి చేతులు కాల్చుకున్న చై.. లింగుసామితో సినిమా చేస్తాడా? లేదా? చూడాలి!



# చిక్కుల్లో 'ధురంధర్ 2'.. కేంద్రానికి దిల్లీ హైకోర్టు కీలక ఆదేశాలు!

బాక్సాఫీస్ వద్ద కలెక్షన్ల వర్షం కురిపించిన బాలీవుడ్ భారీ యాక్షన్ థ్రిల్లర్ 'ధురంధర్ 2' చుట్టూ ఇప్పుడు చట్టపరమైన వివాదం ముసురుకుంది. ఈ సినిమాలో సాయుధ దళాల రహస్యాలను, వారి కార్యకలాపాలకు సంబంధించిన సున్నితమైన వివరాలను బహిర్గతం చేశారని, దీనివల్ల దేశ భద్రత ప్రమాదంలో పడే అవకాశం ఉందంటూ దిల్లీ హైకోర్టులో ఒక ప్రజాహిత వ్యాజ్యం దాఖలైంది. సశస్త్ర సీమా బల్ విభాగంలో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న దీపక్ కుమార్ ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. అయితే బుధవారం ఈ కేసుపై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. సినిమా అనేది కల్పిత కథ ఆధారంగా తెరకెక్కినప్పటికీ.. దేశ భద్రతా దళాల్లో పనిచేస్తున్న సిబ్బంది వ్యక్తం చేసిన ఆందోళనలను, అభ్యంతరాలను అంత తేలికగా తీసిపారేయలేం. ఈ వ్యవహారంపై తక్షణమే విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వంతో పాటు సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్‌ను న్యాయస్థానం ఆదేశించింది. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా, దర్శకుడు ఆదిత్యధర్ కాంబినేషన్‌లో స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన 'ధురంధర్ 2' గత మార్చి నెలలో విడుదలై సంచలన విజయం సాధించింది. ప్రపంచవ్యాప్తంగా ఈ చిత్రం రూ. 1800 కోట్లకు పైగా వసూళ్లను సాధించి రికార్డు సృష్టించింది. ప్రస్తుతం విదేశాల్లో ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ చిత్రం, భారతీయ ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధమైంది. ఇండియాలో ఈ సినిమా జూన్ 4 నుంచి 'జియో హాట్‌స్టార్' వేదికగా డిజిటల్ స్ట్రీమింగ్ కానుంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,